
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 20, డిసెంబర్ 2024 16 పేజీలు






## ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల అభివృద్ధికి వరాల జల్లు

- రూ.11.90 కోట్లు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కళాశాలల అభివృద్ధితో పేద విద్యార్థుల చదువులకు మేలు

16లో...

**భువనగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త ;** గ్రామీణ ప్రాంతాల్లోని కటిక పేదరికంలో మగ్గుతున్న పల్లె ప్రజానీకానికి పౌష్టిక ఆహారం అందించాలనే మహోన్నత లక్ష్యంతో నిర్వహించే అంగన్ వాడీ కేంద్రాల్లో పోస్టులన్నీ ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. ఐసిడిఎస్ కేంద్రాల్లో ఆయా ఉంటే కార్యకర్త ఉండరు, కార్యకర్త ఉంటే ఆయా ఉండని కేంద్రాలు యాదాద్రి జిల్లాలో అనేకం ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టుల కొనసాగుతున్నాయి. ఆలేరు ప్రాజెక్టు పరిధిలో 219 ప్రధాన అంగన్ వాడీ కేంద్రాలు కొనసాగుతున్నట్లు ,అలాగే భువనగిరి ప్రాజెక్టు పరిధిలో 267 కేంద్రాలు ,మోత్కూరు ప్రాజెక్టు పరిధిలో 136 కేంద్రాలు, రామన్నపేట ప్రాజెక్టు పరిధిలో 279 కేంద్రాల చొప్పున జిల్లాలో 901 కేంద్రాలు కొనసాగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆలేరు ప్రాజెక్టు పరిధిలో 219 మంది ఐసిడిఎస్ కేంద్రాలు ఉండగా వాటి పరిధిలో 212 మంది ఐసిడిఎస్ కార్యకర్తలు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం 212 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండగా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి .అలాగే భువనగిరి ప్రాజెక్టు పరిధిలో 267 మంది టీచర్లు పనిచేయాల్సి ఉండగా 263 మంది విధులు నిర్వహిస్తున్న మరో నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

# పోస్టులన్నీ..ఖాళీలే..?







**చిన్నారులకు పోషణ అందేదెలా**

**అస్తవ్యస్తంగా కొనసాగుతున్న ఐసిడిఎస్ కేంద్రాలు**

**ఖాళీలను భర్తీ చేయడంలో మీన మేషాలు లెక్కిస్తున్న అధికారులు**

అలాగే మోత్కూర్ ప్రాజెక్టు పరిధిలో 136 మంది టీచర్లు పని చేయాల్సిందిగా ప్రస్తుతం 104 మంది మాత్రమే టీచర్లు పనిచేస్తుండగా మరో 32 మంది టీచర్ల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రామన్నపేట ప్రాజెక్టు పరిధిలో 279 మంది టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 264 మంది టీచర్లు విధులు నిర్వహిస్తుండగా మరో 15 మంది టీచర్ల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 901 మంది టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం కే ఎనిమిది వందల నలభై మూడు మంది టీచర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నంతో జిల్లా వ్యాప్తంగా 58 మంది టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఆలేరు



వివరాలు 2లో..



# రాయితీపై.. పశువుల పాకలు

వివరాలు 2లో..

**జిల్లాకు కేటాయించిన యూనిట్లు**

**ఉపాధి పథకం కింద పశువుల పాకలు, నీటి కుంటలు నిర్మాణం**

**నూరు శాతం రాయితీ కల్పించిన ప్రభుత్వం**

**సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు**

**ప్రభాతవార్త, నడిగూడెం, సూర్యాపేట**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టేందుకు గ్రామ సభలు నిర్వహించి గుర్తించారు. వచ్చే ఫిబ్రవరి నుండి గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించనున్నారు. తిరిగి వర్షాకాలం వచ్చేంతవరకు పనులు కొనసాగిస్తారు. ఈ మేరకు ముందుగానే కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇప్పటికే ఉపాధి పథకం కింద గ్రామాల్లో ఎన్నో పనులు చేపడుతున్నారు. పశు పోషణకు చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వము ఉపాధి పథకం కింద పశువుల పాకలు నీటి కుంటలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటుంది. నూరు శాతం రాయితీపై పశువుల పాకలు నీటి కుంటలు నిర్మించేందుకు ప్రభుత్వము నిర్ణయించగా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పీఏ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**

**24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి**

**రికార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

16లో...



# పోస్టులన్నీ ఖాళీలే

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాజెక్టు పరిధిలో 219 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా 165 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో 54 పోస్టులు ఖాళీగా ఉన్నాయి .అలాగే భువనగిరి ప్రాజెక్టు పరిధిలో 267 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 220 మంది పనిచేస్తుండటంతో మరో 47 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మోత్కూరు ప్రాజెక్టు పరిధిలో 136 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 76 మంది పనిచేస్తుండగా మరో 60 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే రామన్నపేట ప్రాజెక్టు పరిధిలో 279 మంది విధులు నిర్వహించాల్సి ఉండగా 186 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో మరో 93 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 901 కేంద్రాలకుగాను ప్రస్తుతం 647 మంది ఆయాలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కాగా జిల్లా పరిధిలోని ఐసిడిఎస్ కేంద్రాల్లో మూడు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు ,మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలకు అనుబంధ పౌష్టికాహారము ,గర్భవతులకు బాలింతలకు అనుబంధ పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య పొందుతున్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం ఈ ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా ప్రతి రోజు పంపిణీ జరగాల్సి ఉంది. జిల్లాలో కొన్ని ఐసిడిఎస్ కేంద్రాల్లో ఆయాలు, టీచర్లు ఇటీవల పదవి విరమణ పొందడంతో పక్క గ్రామాల్లోని ఆయాల వెళ్లి సదరు పాఠశాలల్లో పౌష్టికాహారం పంపిణీ చేయాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొన్నది .నెలల తరబడి ఐసిడిఎస్ కేంద్రాల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేయడంలో తీవ్ర జాప్యం నెలకొన్నది. ఫలితంగా ఐసిడిఎస్ కేంద్రాలు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయి. జిల్లాలో వందల సంఖ్యలో ఐసిడిఎస్ కేంద్రాల్లో పనిచేసే టీచర్లు, ఆయాల పోస్టులు ఖాళీలు ఏర్పడడంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం గాడి తప్పినట్లు అవుతుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఐసిడిఎస్ కేంద్రాల పర్యవేక్షణలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన వాతావరణ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. దీనికి అంతటి కారణం ఏళ్ల తరబడి నుంచి ఐసిడిఎస్ కేంద్రాల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తుండడంతో ప్రక్క గ్రామాలలోని ఐసిడిఎస్ ఆయాలచే పంపిణీ చేస్తుండడంతో నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరడం లేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ అంగన్ బడి కేంద్రాల్లో ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్న జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ కేంద్రాల్లో అనేక ఖాళీలు ఏర్పడడంతో గ్రామాల్లో అనేక ఐసిడిఎస్ కేంద్రాలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏ లక్ష్యముతోనైతే ప్రభుత్వం ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని బృహత్కర లక్ష్యంతో ఐసిడిఎస్ కేంద్రాలను నిర్వహిస్తుందో వాటి పరిధిలోని టీచర్ల ,ఆయాల ఖాళీలను తక్షణమే భర్తీ చేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు ఏ మేరకు చొరవ తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# రాయితీపై పశువుల పాకలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పశువుల పాకలు నీటి కుంటలు నిర్మించేందుకు గాను ప్రణాళిక తయారుచేసి పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాకు పశువుల పాకలకు 375 యూనిట్లు, నీటి కుంటలకు 115 యూనిట్లు కేటాయించారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 23 మండలాలు ఉన్నాయి. పశువుల పాకలు నీటి కుంటలు నిర్మాణానికి గాను 3.57 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఒక్కొక్క యూనిట్ ధర 70 వేల నుంచి 90 వేల వరకు నిర్ణయించారు. పశువుల పాకల స్థల విస్తీర్ణము నిర్మాణము ప్రకారము నిధులు మంజూరు చేస్తారు. ప్రస్తుతము ఒక్కొక్క మండలానికి 15 కు పైగా పశువుల పాకలు మంజూరు చేశారు. అవసరమనుకుంటే మరికొన్ని పశువుల పాకలు మంజూరు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా 500 పైగాపశువుల పాకలు నిర్మించేందుకు అధికారులు కార్యాచరణరూపొందించారు. మార్చి 2025 నాటికి నిర్మించి పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. వర్షపు నీటిని నిలువ చేసేందుకు మండలానికి ఐదు చొప్పున నీటి కుంటలుమంజూరు చేస్తున్నారు. ఐదు నెలల ప్రణాళికలో భాగంగా నీటి కుంటలు.నిర్మించనున్నారు. ప్రస్తుతంజిల్లాకు 115 నీటి కుంటలు మంజూరు చేశారు సన్న చిన్న కారు రైతుల వెతలు తీరనున్నాయి. గ్రామాల్లో రైతులు పశు పోషణ కు చర్యలు తీసుకుంటున్నారు. పశువుల పాకల లేకపోవడంతో ఆరుబయట పశువులను కట్టి వేస్తున్నారు. ఈ క్రమంలోప్రభుత్వము పశువుల పాకల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుంది. ఆరుబయట పశువులను కట్టి వేయడంతో ఇబ్బందులుఎదురవుతున్నాయి. రైతుల ఎంపిక చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కావలసిన రైతులు గ్రామ పంచాయితీ తీర్మానం తో ఉపాధి పథక అధికారులు, సిబ్బందికి దరఖాస్తులు చేసుకోవాలి. పూర్తి రాయితీ తో పశువుల పాకలు నీటి కుంటలు నిర్మిస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అధికారులు కోరుతున్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్నా ఖమ్మం జిల్లాలో అభివృద్ధి శూన్యం

**పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ ను ఓడించండి**

**ప్రజాశాంతి పార్టీ తో గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు**

**వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి**

**ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపెయిన్లు**

**విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్**



**ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త**

త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధికి దూరంగా కొనసాగుతు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి సాగనంపారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భద్రాచలం నుంచి ఖమ్మం దాకా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించలేదని, దోచుకోవటం దాచుకోవటమే వారికి పనిగా మారిందని దుయ్యబట్టారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంపెయిన్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.

# పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పరిహార అటవీ పెంపకంపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష**

**ఖమ్మం, డిసెంబర్ 19, ప్రభాత వార్త:**

పరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.అడవుల సంరక్షణ కు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములలో పంట కోతల తర్వాత వరి కొయ్యలు, పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, అటవీ అధికారులు సమావేశమై పంట కోతల తర్వాత తగులబెట్టకుండా వుండేలా పోడు రైతులకు అవగాహన కల్పించే కార్యాచరణ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో క్షేత్ర సందర్శన చేసి, పోడు రైతులకు పంట అవశేషాలు, వరి కొయ్యలు తగులబెట్టడం తో నష్టాలపై చైతన్య పరచి, అలా చేస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత వ్యక్తిత్వం అలవర్చుకోవాలి

**ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**మాజీ జాయింట్ డైరెక్టర్ జె డి లక్ష్మీనారాయణ**

**ఖమ్మం విద్యా విభాగం, డిసెంబర్ 19, ప్రభాత వార్త:**

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందులో భాగంగా వ్యక్తిత్వంలోనూ నడవడిక లోను ఉన్నతంగా ఎదిగినప్పుడే మంచి గుర్తింపు ఉంటుందని మాజీ సిబిఐ డిప్యూటీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. పుట్ట కోట రోడ్ లోని శ్రీచైతన్య గ్లోబల్ విస్టా స్కూల్ లో గురువారం విద్యార్థులతో జె.డి. లక్ష్మీనారాయణ మాట్లాడారు. పిల్లలతో వివిధ అంశాల గురించి ముచ్చటించి వాళ్ళకి తగిన సూచనలు ఇస్తూ భవిష్యత్తులో ఎలా ఎదగాలి, ఏ విధంగా మనం సమాజానికి ఉపయోగపడాలి. వివేకానంద, అబ్దుల్ కలాం జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి అనే అంశంపై వివరించారు.సి.వి. రామన్, న్యూటన్ వలె ఆలోచించాలని , భవిష్యత్తులో శాస్త్రవేత్తలు గా తయారుకావలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య , పాఠశాలల డీ.జీ.ఎం చైతన్ మదూర్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 19*



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీలో పలువురు మాల మహానాడు నాయకులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరి వెళ్లనున్న స్థానిక మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు గా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న తమను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్యని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు పూనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆలోచనను వెంటనే విరివించుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రాణాలు పణంగా పెట్టైనా వర్గీకరణను అడ్డుకుంటామని అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్, బత్తుల ప్రకాష్, కార్యదర్శి రవీంద్ర భూపతి, నాయకులు పి ఆనంద్ పాల్, బడుగు రాజకుమార్,జంగా శ్రీను లు ఉన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 19*



నందికొండ మున్సిపాలిటీ నల్గొండ జిల్లా పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ద్వారా టైలరింగ్ శిక్షణ పొంది అనుభవం ఉండి అర్హత కలిగిన మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు నంది కొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి స్కీమ్ లో భాగంగా మైనారిటీ వెల్ఫేర్ శా ఖతః పథకం కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తుందని అర్హులైన వారు టి జి ఒ బి ఎమ్ ఎమ్ ఎస్. జీఓవి. ఇన్ అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు దీనికి అర్హతలుగా ముస్లిం, సిక్, బుద్దిస్ట్స్, జైన్స్ పార్శి మతాలకు చెందినవారై ఉండి నిరుపేద, ఒంటరి మహిళ, విడాకులుపొందిన మహిళ, భర్త చనిపోయి ఉన్న మహిళలు ఎవరూ లేని అనాధలుగా ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని అదేవిధంగా వైట్ రేషన్ కార్డ్ ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ కలిగిఉండాలని లేనివారు ఆదాయ ధృవీకరణ పత్రం కలిగిఉండాలని అన్నారు.వయస్సు 18 నుండి 55 సం. కలిగి ఆధర్ కార్డ్ తో పాటు గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ నుండి టైలరింగ్ సర్టిఫికేట్ కలిగిఉండాలని తెలిపారు విద్యార్హత కనీసం 5వ తరగతి చదివి గత 5 సం.లో ఏటువంటి ప్రభుత్వ లబ్ది పొంది ఉండరాదని తెలిపారు అర్హులైన మైనారిటీ మహిళలు తదుపరి సమాచారం కోసం సంబందిత మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా విభాగంలో సంప్రదించాలని అన్నారు.

## బయో మెడికల్ టెక్నాలజీ పై విద్యార్థులకు అవగాహన

*మునగాల డిసెంబర్ 19 ప్రభాతవార్త*



ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బైపీసీ విద్యార్థులకు మెడికల్ టెక్నాలజీ పై అవగాహనలో భాగంగా హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ప్రత్యక్షంగా అనుభవాలను చెప్పేందుకు పరికరాలను చూపిస్తూ విద్యార్థుల సబ్జెక్టుపై చైతన్యపరిచారు. టెక్నాలజీ పరంగా వ్యాధులు నివారణకు తీసుకోవాల్సిన విధివిధానాలపై వైద్యులతో టెక్నీషియన్లతో ఒక్కరోజు అవగాహన కల్పించారు. కోదాడలోని అరుణ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ లో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు జాకీర్ హుస్సేన్ హాస్పిటల్ వైద్యులు దాసరి. బాలాజీ జి శ్రీకాంత్ టెక్నీషియన్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 19:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల కు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ డిమాండ్ చేశారు. గురువారం హాలియాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అహంకారం ధోరణితో సరైనది కాదన్నారు. సుప్రీంకోర్టు తెలియజేసిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం అంటూ వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలన్నారు. కార్యక్రమంలో వర్షిత, సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను ఖండించాలి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 19:*




కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించి, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. గురువారం హాలియాలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నేటి మనువాదం మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగంపై ప్రభుత్వ రంగ సంస్థలపై దాడి జరుగుతుందన్నారు. ఈ దాడులను వ్యతిరేకించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వ్య జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, పి ఎన్ ఎం జిల్లా నాయకులు దుబ్బ రాంచంద్రయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, వ్య జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు బషీర్, జగదీష్, పోదిల వెంకన్న, మేకల వెంకన్న,పండు,రవి నాయక్, సతీష్, అరవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 19:*




అనుముల మండలం హాలియా యూనిట్ లో జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని హాలియాలోని పెన్షనర్స్ భవనంలో పి. పాండరయ్య అధ్య క్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి పెన్షనర్స్ డే ప్రాముఖ్యత గురించి వివరించి సామాజిక సేవలో భాగంగా మా వంతుగా చేసిన సేవలు గురించి వివరించారు. అదే విధంగా పెన్షనర్లు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు న్నారని ఈ హెచ్ ఎస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేస్తూ పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆస్పత్రిలలో నగదు రహిత వైద్యము అమలు చేసేందుకు ఉత్తర్వులను సాధించాలని రాష్ట్ర సంఘం ను కోరారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు యాదగిరి, పుల్లయ్య, కంచర్ల భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గోనియా నాయక్, సత్తయ్య, విజయలక్ష్మిలను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం సభ్యులు వెంకట్ రెడ్డి, శ్రీశైలం, యుగంధర్ రెడ్డి, ఆంజనేయులు, రంగయ్య, పుల్లారెడ్డి, రామ లింగయ్య, అనిమిరెడ్డి, వెంకటేశం, రాములు, కేశవరెడ్డి, నరసింహారెడ్డి ,నారాయణరెడ్డి, నరసయ్య ,రవీందర్ రెడ్డి, దైవాజ్ఞ చారి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## బెల్టు షాపులలో మద్యం పట్టివేత

*మఠంపల్లి/మద్దిగూడ,డిసెంబర్19,ప్రభాతవార్త:*




మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలమేరకు మద్దిగూడ పోలీసులు లెంకలపల్లిలో గురువారం బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించారు.గ్రామానికి చెందిన చాపల స్వామి విక్రయిస్తున్న బెల్టు షాపు నుండి 7.8 లీటర్ల మద్యాన్ని స్వాధీనపరుచుకున్నారు.సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపారు.ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్


*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవిశెట్టి రామ్మూర్తి అన్నారు.గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నివాస గృహంలో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి కోట్లాది రూపాయలతో రహ దారులు, ఎత్తిపోతల పథకాలు, సాగర్ ఎడమకాలువ అభివృద్ధి, జూని యర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధితోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమమైన నియోజక వర్గంగా అభి వృద్ధి చేస్తున్నారని కొని యాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు సమిష్టిగా కృషి చేసి పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గంలోని చింతలపాలెం మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించాలని సమావేశంలోని నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అ ధ్యక్షత వహించగా కార్యక్రమంలో నాయకులు రామకృష్ణారెడ్డి, బాలాజీ, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, పోతుల జ్ఞానయ్య, రేపాకుల కోటయ్య, కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, అని మిరెడ్డి, పులి చింతల అంజిరెడ్డి, అంతయ్య, మగ్బూల్‌పాషా, నాగ సైదులుపాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత

*అనంతగిరి డిసెంబర్ 20 :*







ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల వాగు నుండి ఉదయం 5 గంటల సమయంలో అక్రమంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ శివార్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ డైవర్ ఇరువురిపై కేసు నమోదు చేస్తున్నట్లు అనంతగిరి ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,చట్టపరమైన చర్యలు ఉన్నట్లు తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మునగాల డిసెంబర్ 19 (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మెమో రండం ఇస్తూ నిరసన కార్యక్రమం నిర్వ హించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు పర్మిషన్ ఇస్తున్నట్లే ఇచ్చి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని గ్రామ పంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని, ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, ప్రమాద బీమా పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు వై పాపయ్య, వస్రం,రాములమ్మ, ముత్తయ్య, బిక్షం, సిఐటియు నాయకులు విజయ్ కుమార్, కిన్నెర వెంకన్న, ఎం వెంకన్న, పరశురాములు, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

మునగాల డిసెంబర్ 19 (ప్రభాతవార్త



డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మునగాల మండలం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో డ్రగ్స్ నిర్మూలన పై పోస్టర్లు బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదకు ద్రవ్యాల నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులుగా ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. మాదకద్రవ్యాలు ఎవరు వాడరాదని, చట్టరీత్యా నేరమని చెప్పారు. వాటి వల్ల కలిగే ఇబ్బందులను పాఠశాల విద్యార్థులకు అవగాహన పరిచారు. పరిశ్రమ వాతావరణంలో ఎలాంటి డ్రగ్స్ వాడుతున్నప్పటికీ సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ దారా శ్రీను ఉపాధ్యాయులు అంజిరెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత స్కూల్లోని టీచర్లు అంగన్వాడీ టీచర్లు సంధ్య మాణిక్యం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సాయిశ్రీ ఆధ్యాత్మిక సేవాభావం ఆదర్శనీయం

కోదాడ డిసెంబర్ 19, (ప్రభాతవార్త :



అయ్యప్ప స్వాములకు అన్నదానంఅభినందనీయమని,రావెళ్ళ సాయిశ్రీ ఆధ్యాత్మిక సేవాభావం ఆదర్శనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ళ రావెళ్ల కృష్ణారావు ,మాలతి దంపతుల కుమార్తె సాయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జన్మదిన వేడుకలని వృధా ఖర్చులు చేసే ఈ రోజుల్లో రావెళ్ళ సాయిశ్రీ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఆదర్శనీయమన్నారు. సాయి శ్రీ ఆధ్యాత్మిక సేవా భావాన్ని కొనియాడారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పది అన్నారు స్వాముల దీక్షలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రావెళ్ళ కృష్ణారావు, మాలతి, తాళ్ళూరి నరసింహారావు సరిత సందీప్ సాయి, కొక్కులక్ష్మీనారాయణ, సుంకరి నారాయణ, బసవయ్య, శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు.

## ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలి

నడిగూడెం, డిసెంబర్ 19, (ప్రభాతవార్త

యాసంగి సీజన్ ప్రారంభమైనందున రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలను అందుబాటులో ఉంచాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఎరువుల ధరలు పెరగడంతో రైతులకు అందు బాటులో లేకుండా పోయిందన్నారు. రైతుబంధు నేటికీ అందించక పోవడంతో రైతులే సొంతంగా పెట్టుబడి పెట్టుకుని వ్యవసాయ పనులు ప్రారంభించారన్నారు. రైతుబంధును అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైందన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో చొరవ చూపా లన్నారు. యాసంగి సీజన్లో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సకాలంలో వరి నాట్లు వేసేందుకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు.

## కార్మికుల వేతనాలు పెంచాలి

నడిగూడెం, డిసెంబర్ 19, (ప్రభాతవార్త

గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను పెంచాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నెలకు 8500 రూపాయలు చెల్లిస్తుండడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నా రన్నారు. నెలవారీగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వము కార్మికులను మభ్యపెట్టి వేతనాలను పెంచకపోవడంతో పాటు సర్వీసును క్రమబద్ధీ కరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము సానుకూలంగా స్పందించి నెలకు 25 వేల రూపాయలు వేతనాలను చెల్లించాలని సర్వీస్ను క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించడం లేదన్నారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో ముగ్గురు నలుగురు పారిశుద్ధ్య కార్మికులు ఉండడంతో పని భారము అధికమై పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారు అన్నారు. కార్మికుల సంఖ్యను పెంచడంతోపాటు వేతనాలను పెంచి ఇబ్బందులను తీర్చాలన్నారు.

## ఘనంగా హిందూ ముస్లిం ఐక్యత దినోత్సవం

కోదాడ, డిసెంబర్ 19, (ప్రభాతవార్త:

హిందూ ముస్లిం ఐక్యత దినోత్సవాన్ని పట్టణంలోని రాజీవ్ చౌక్ లో సోషల్ యాక్టివిస్ట్ ఫోరం కన్వీనర్ షేక్ మునీర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1927 డిసెంబర్ 19న ఆంగ్లే యులు ఉరి తీసిన భారత స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు పండిత రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ముప్పు తిప్పలు పెట్టి మాతృభూమిని బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి విముక్తి చేయాలన్న సంకల్పం ఆ ఇరువురి దారులను ఏకం చేసిందన్నారు. మత ధర్మాలు వేరువేరు అయినప్పటికీ స్వాతంత్ర సాధనలో వారి స్నేహబంధం ఆనాటికి ఈనాటికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ఏపూరి రాజు, భాజన్, రాయపూడి వెంకటనారాయణ, శోభన్, ఖాజామీయా, షఫీ, రఫీ, శ్రీకాంత్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.






## బెజవాడ పిచ్చమ్మకు ఘన నివాళి

చిలుకూరు డిసెంబర్ 19 (ప్రభాతవార్త



మండలంలోని బేతాళు గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాతృమూర్తి బెజవాడ పిచ్చమ్మ దశదిన సంతాప కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ సిపిఐ పార్టీకి ఆమె ఎంతో కాలంగా పనిచేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## అవగాహన ర్యాలీ

నడిగూడెం, డిసెంబర్ 19, (ప్రభాతవార్త



నష ముక్త భారత్ అభియాన్ అవగాహన ర్యాలీని స్థానికంగా గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించారు. డ్రగ్స్ మహమ్మారిని దరిచేరనీయకుండా నిర్మూలించాలని నినాదాలు ఇచ్చారు. యూత్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చైతన్య వరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఇంటింటి సర్వే పరిశీలన

మునగాల డిసెంబర్ 19 (ప్రభాతవార్త



మండల పరిధిలోని గణపవరం ,తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వే విజయ్ సింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గృహ నిర్మాణ శాఖ సూర్యాపేట , రిలీవి మూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ఇంటింటి సర్వేను పూర్తి చేయాల్సిందిగా ఆదే శించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకతతో ఇంటింటి సర్వే చేయాల్సిందిగా చెప్పారు. వెంట వెంటనే రిపోర్ట్ సబ్మిట్ చేయా ల్సిందిగా కోరారు. ఎవరైనా లబ్ధిదారులు అందుబాటులో లేనట్లయితే వెంటనే టామ్ టామ్ ,ఫోను వాట్సాప్ ద్వారా ఇందిరమ్మ కమిటీల ద్వారా తెలియ జేసి హాజరు కావలసిందిగా సమాచారం అందించి ఫోటో దిగాల్సిందిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధారా శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గణపవరం పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం

### ఏకేబిఆర్ లిఫ్ట్ పైప్ లైన్ లో పోయే భూముల రైతులతో సమావేశం దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త:** అక్కంపల్లి రిజర్వాయర్ వద్ద నిర్మిస్తున్న ఏకేబిఆర్ లిఫ్ట్ పైప్ లైన్ ఏర్పాటుకు పోయే భూముల రైతులతో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి గురువారం నాడు పిఏపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ ఏకే బిఆర్ లిఫ్ట్ పైప్ లైన్ పీఏ పల్లి, బాలాజీ నగర్, చిలకమర్రి, గ్రామాల రైతుల భూముల నుండి వెళ్తుందని ఆయన తెలిపారు, ఇట్టి రైతులు భూములలో సర్వే పూర్తి చేశామని,ఈ గ్రామాలకు సంబంధించిన 42మంది రైతులకు 4ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఐదు కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు, పైపులైను భూమి లోపల నుంచి వెళుతుందని దీనివలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు, పైప్ లైన్ తీసే సమయంలో రైతుల భూములు కోల్పోయిన విస్తీర్ణాన్ని బట్టి వారికి ప్రభుత్వం మార్కెట్ విలువ కంటే రెండు మూడు రెట్లు అధికంగా నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు, రైతులకు అన్యాయం చేయవద్దని రైతులను పిలవకుండానే సర్వే చేయడం, భూముల ధరలు ఎలా నిర్ణయిస్తారని రైతులు ప్రశ్నించారు, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు కింద ఉన్న చాలా సర్వే నెంబర్లు గల భూములు 10 సంవత్సరాల నుండి ఓల్డ్ లో ఉండడం వలన విక్రయాలు జరగలేదని రైతులు ఆర్డీవోకు విన్నపించుకున్నారు, అందువలన మాకు సరైనటువంటి మద్దతు ధర లభించడం లేదని రైతులు ఆవేదనలను వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు,డీఈ నాగయ్య, ఆర్ ఐ, క్రాంతి,ఏఈలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం

*పెద్దవూర, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*



మండలంలోని పులిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తలపెట్టిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం దుప్పట్లను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగయయ, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ చాపల వెంకట్ రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గున్నవైన లక్ష్మయ్య, సత్యం రామలింగం, ఆంజనేయులు, నరసింహ, గణేష్, షేక్ లాల్, మమ్మద్, ఇంద్రకంటి వెంకట్ రెడ్డి, ముత్యంరెడ్డి, యాదగిరి రెడ్డి, నాగరాజు, కొండల్, ఆంధ్ర వెంకట్ రెడ్డి, అంజి, ముత్యాలు, అద్దంకి శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు. ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నేటి మనువాదం మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగంపై ప్రభుత్వ రంగ సంస్థలపై దాడి జరుగుతుందన్నారు. ఈ దాడులను వ్యతిరేకించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ౹౹ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, పి ఎన్ ఎం జిల్లా నాయకులు దుబ్బ రాంచంద్రయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, ౹౹ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు బషీర్, జగదీశ్, పోదిల వెంకన్న, మేకల వెంకన్న,పండు,రవి నాయక్, సతీష్, అరవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్.అంబేద్కర్ అవమానించిన అమిత్ షా ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**: యేకుల సురేష్**

*కొండమల్లేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :*



బుధవారం పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గురువారం నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ ఉపాధ్యక్షులు యేకుల సురేష్ మాట్లాడారు . వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరిగినటువంటి పార్లమెంట్ సమావేశాల్లో బుధవారం రాజ్యాంగం లో కల్పించిన హక్కులు ప్రజలకు ఎంతమేరకు అందుతూన్నాయి రాజ్యాంగం పై ప్రతిపక్షాలు చర్చకు పట్టు పట్టగా దేశ హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని హేళన చేసే విధంగా మాట్లాడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని, దేశ రాజ్యాంగంని, దేశంలోని ప్రజలను అవమాన పరిచాడు కావున దీనిపై పార్లమెంటరీ కమిటీ, స్పీకర్ తక్షణం స్పందించి అమిత్ షా యొక్క పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసినటువంటి సేవలు దేశానికి మరువలేనటువంటి భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ఎన్నో హక్కులను అందించాడని అదేవిధంగా దేశంలోనే అన్ని కులాలకు అన్ని మతాలకు అన్ని వర్గాలకు లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలతో కూడిన హక్కులను దేశంలోని 150 కోట్ల ప్రజలకు కల్పించిన మహోన్నతమైనటువంటి వ్యక్తి అని కొనియాడారు ఇట్టి విషయాన్ని ప్రపంచమంతా గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఎంతగానో గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పు కున్నాయి మరియు అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ నాలెడ్జ్ డే గా ప్రకటించు కున్నాయి ఇలాంటి వ్యక్తిపై పార్లమెంటులో ఆ విధంగా మాట్లాడడం సరైంది కాదన్నారు దేశంలో మత స్వేచ్ఛ ద్వారా గుళ్ళకు మసీదులకు చర్చిలకు రాజ్యాంగ బద్ధంగా నేడు వాటిని కాపాడుతున్నది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించి నటువంటి రాజ్యాంగం ద్వారానే చట్టసభల్లో ప్రవేశించి కేంద్ర హోం మంత్రి స్థానంలో అమిత్ షా కి అక్కడ నిలబడే అవకాశాన్ని కల్పించింది కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులగురుంచి తెలవకుండా చట్టసభల్లోకి ప్రవేశించి రాజ్యాంగ నిర్మాతను ఈ విధంగా తక్కువ చేసి మాట్లాడడం తగదన్నారు గొప్ప మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించి రాజ్యాంగాన్ని తొలగించే కుట్ర చేస్తున్నందుకు దేశ హోం మంత్రి అమిత్ షా మాటలే కారణంగా కనబడుతున్నాయి లేని పక్షంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి అమిత్ షా తో క్షమాపణలు చెప్పించి వెంటనే తన పదవిని తొలగించే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా కొద్దిరోజుల్లో పార్లమెంట్ కమిటీ అమీషా పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన ఆరోపణలపై స్పందించి తన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు

# నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది

### పార్టీ కోసం సైనికులుగా పని చేయాలి
### పార్టీ కోసం పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందిపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** డిసెంబర్ 19నూతనంగా ఎన్నికైన నల్గొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీకి సన్మానం కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. నల్లగొండ నియోజక వర్గంలో యూత్ కాంగ్రెస్ నుంచి ఎన్నికైన నూతన కమిటీకి గురువారం పట్టణంలోని ఓ హోటల్లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నుముక్కలాటిదని అన్నారు. యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారు ఎంతోమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానాలకు ఎదిగారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా మొదట యువజన కాంగ్రెస్ లో పనిచేసి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు చేపట్టాడని అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. యువజన కాంగ్రెస్ లో పార్టీ కోసం పని చేసే వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. రానున్న ఎన్నికలలో యువజన కాంగ్రెస్ పార్టీ కూడా తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐలో పనిచేసిన వారే ప్రస్తుతం మంత్రులుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా పనిచేస్తున్నారని అన్నారు.నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ మొదటి మెట్టని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ అంటేనే ఒక శక్తి అని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు తమ సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై అనేక దుష్ప్రచారాలు చేస్తున్నా యని విమర్శించారు. వీటన్నింటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీతో పాటు యువజన కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా నిస్వార్ధంగా పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వం లో నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ శ్రేణులంతా చిత్తశుద్ధితో పని చేయా లని పిలుపునిచ్చారు.పార్టీ రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం చేపట్టిన వాటన్నింటినీ విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. నల్గొండ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అందరికీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్య క్రమాలలో యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములై విజయ వంతం చేయాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నల్గొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జహంగీర్ బాబా నల్లగొండ మండల అధ్యక్షుడు కెవిఆర్ సతీష్, తిప్పర్తి మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె.వి.ఆర్ పవన్ కుమార్ లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి,పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా నిలవాలి

**..ఎర్రం పూర్ణశాంతి గుప్తా**

*చింతపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:*

వయసు పైబడిన వృద్ధులను ప్రేమతో చూసుకొని వారికి అండగా నిలవాలని శ్రీ సాయి శాంతి సేవా సమితి చైర్మన్ డా.ఎర్రం పూర్ణశాంతి గుప్తా అన్నారు.శ్రీ సాయి శాంతి సేవా సమితి,వాసవి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో గురువారం 48మంది నిరుపేద వయోవృద్ధులకు దుప్పట్లు,ప్రోటీన్ ఫుడ్‌ను డా.ఎర్రం పూర్ణశాంతి గుప్తా అందజేసి మాట్లాడుతూ నిరుపేద వయోవృద్ధులను ప్రభుత్వంపాటు స్వచ్ఛంధ సంస్థలు ఆదుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వృద్ధాప్యంలో ఉన్న వారికి ప్రతి ఒక్కరూ చేదోడువాదోడుగా నిలుద్దామని సూచించారు.సేవా సంస్థల ఆధ్వర్యంలో విద్య,వైద్యంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్‌గుప్తా, సరాబు రవి గుప్తా, జి.భాస్కర్, సత్యనారాయణతో పాటు పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయి

...కోడి శ్రీనివాసులు

**చండూరు,డిసెంబర్19,(ప్రభాతవార్త):** వ్యవసాయ క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు అన్నారు.స్థానిక మున్సిపాలిటీలో గల గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడం కోసం గుర్రంపోడులోని శ్రీ చందా గోవిర్‌రెడ్డి, ధనమ్మ వ్యవసాయ క్షేత్రాన్ని విద్యార్థులు గురువారం సందర్శించారు. వరి,మినుములు,ఎర్రపప్పు ,ఉల్లి ఉలవలు,బత్తాయి,పత్తి పంటలను సంరక్షించే వివరాలను అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయం గురించి,అందులో లాభనష్టాల గురించి ,ప్రభుత్వ సాయం గురించి రైతు కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ప్రశ్నలకు రైతు కుటుంబం ఓపికతో సమాధానమిచ్చారు.వ్యవసాయం ఒక వృత్తి కాదని,అది ఒక పవిత్ర జీవన విధానమని ధనమ్మ తెలిపారు.రైతులు పంటలను తమ సొంత పిల్లల్లా చూసు కుంటారని, కష్ట నష్టాలు వచ్చినా తాము వ్యవసాయం మాత్రం వదల బోమని ఆమె స్పష్టం చేశారు.ఆహార పంటలు ,వాణిజ్య పంటలు తమకు రెండు కళ్లులని,పరిస్థితులని బట్టి సాగు చేస్తామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు గోవిందరెడ్డి,ధనమ్మలు సమాధానాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు కనగల్ మండలం జి.యడవెల్లి గ్రామంలోని రైతు



కట్ట సైదులుకు చెందిన చెరకు పంటను సందర్శించి అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని ,రైతే రాజు, రైతులేనిదే మనకు ఆహారం లేదని, రైతులు సంతోషంగా ఉంటే దేశం మొత్తం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు.వ్యవసాయ క్షేత్ర పర్యటన విద్యార్థులకు ఎంతో లాభదాయకంగా ఉందని,తమ విద్యార్థులకు వ్యవసాయం పట్ల పూర్తిగా అవగాహన కలిగిందని రైతులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ నరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి,పాలకూరి కిరణ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది

....నెల్లికంటి సత్యం





**మునుగోడు,డిసెంబర్19,ప్రభాతవార్త:** పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశ స్వాతంత్రం కోసం,రాజ్యాంగ పరిరక్షణ,లౌకిక తత్వం, సమానత్వం కోసం అసమాన త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తు చేశారు. పార్టీ ఏర్పడి 100 వసంతాల సందర్భంగా నల్లగొండ పట్టణం లోని ఎన్జీ కళాశాలలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి వేల ఎకరాల భూమి పంచిన చరిత్ర సిపిఐదని అన్నారు.నిరుపేదలకు ఇల్లు,రేషన్‌కార్డులు,పింఛన్లు దక్కేవరకు సమరశీల పోరాటాలు సాగించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం,బొలగురి నరసింహ,తార్నాి వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్,మాజీ జెడ్పీటిసి గోస్కొండ లింగయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,బిలాలు, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య,మందుల పాండు,ఈదులకంటి కైలాస,దుబ్బ వెంకన్న,వనం వెంకన్న,ఉప్పునూతల రమేష్,కాగితం వెంకన్న, కృష్ణయ్య,జానీ,తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

**చండూరు రూరల్,డిసెంబర్19,(ప్రభాతవార్త):**



చండూరు మండలంలోగల జోగిగూడెం గ్రామానికి చెందిన బేరే లింగయ్య అకస్మాత్తుగా గురువారం మరణించారు.ఆయన పార్థీవ దేహానికి మాజీ ఎంపిపి తోకల వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు .కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# మునుగోడులో మాల మహానాడు నాయకులు అరెస్టు

...అక్రమ అరెస్టులను ఖండించిన మాలమహానాడు నేతలు



**మునుగోడు,డిసెంబర్19,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ గురువారం రోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా అసెంబ్లీకి వెళ్లకుండా మునుగోడు మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో ముచ్చపోతుల నరసింహ, ముచ్చపోతుల శ్రీనివాస్,పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు,నీరుడు రాజా రాములు,బొల్లు శ్రీను,బొల్లు రామలింగయ్యలు ఉన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**నాంపల్లి,డిసెంబర్19,(ప్రభాతవార్త):**



ఈ నెల 28,29,30 తేదీలలో జరిగే రాష్ట్ర 6వ మహాసభలను విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ అన్నారు.గురువారం నాంపల్లి ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్‌ను మండల విద్యాధికారి మల్లికార్జునరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 28,29,30 తేదీలలో రాష్ట్ర 6వ మహాసభలు నల్లగొండలోని లక్ష్మి గార్డెన్స్‌లో జరుగనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలను ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకనన, ఉపాధ్యక్షులు నల్లేటి వెంకటయ్య,కొండమీది కృష్ణవేణి,నాయకులు దీవంత్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న డిఎస్‌పి రిలే నిరాహార దీక్షలు

**మర్రిగూడ,డిసెంబర్19,(ప్రభాతవార్త):** విద్య వైద్యం,భూమి,ఇల్లు,ఉపాధి పేదలకు అందించేవిధంగా చర్యలు చేపట్టాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం రెండో రోజుకు చేరాయి.మర్రిగూడ చౌరస్తాలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో ఆ పార్టీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



# నూతన ఉపాధ్యాయుల వేతనాలు సకాలంలో చెల్లించాలి

...టిఎస్ యుటిఎఫ్ వినతి

**నాంపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:** డిఎస్‌సి 2024 ద్వారా ఎంపికై నాంపల్లి మండలంలో నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యా యుల వేతనాలు సకాలంలో చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ నాయకులు అన్నారు.ఈ మేరకు గురువారం నాంపల్లి ఎస్‌టిఓకు టిఎస్‌యుటిఎఫ్ నాంపల్లి మండల కమిటీ తరుపున వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న పాల్గొన్నారు.



# ఎంఎస్‌ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**చింతపల్లి,డిసెంబర్19,(ప్రభాతవార్త):** చింతపల్లి మండల ఎంఎస్‌ఎఫ్ నూతన కమిటీని గురువారం మండల కేంద్రం లోని అలుకా జైహింద్‌రెడ్డి జూనియర్ కళాశాల లో ఎంఎస్‌ఎఫ్ దేవరకొండ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంబవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులుగా కె.రమేష్,ఉపాధ్యక్షులుగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సంపత్‌కుమార్, కార్యదర్శిగా పి.శివమణి, ప్రధాన కార్యదర్శిగా వింజమూరి శివమణి,మహిళా మండల అధ్యక్షురాలిగా అంకూరి అఖిల,ప్రధాన కార్యదర్శిగా మాధవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చెన్నయ్య,నల్లగొండ జిల్లా సమాచార హక్కు కార్యదర్శి వెంకటేశ్వర్లు,నల్ల సురేష్,నల్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ




**చింతపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:** ఈ నెల 23 నుంచి 3 రోజులపాటు 43వ ఏబివిపి రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయి.దీనికి సంబంధించిన గోడ పత్రికను చింతపల్లి మండల కేంద్రంలోని అలుకా జైహింద్‌రెడ్డి జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఏబివిపి నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచద్,సన్నాయిల మహేష్ ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది ఏబివిపి యొక్క 43వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో డిసెంబర్23,24,25 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సభల్లో తెలంగాణలో నెలకొన్నటువంటి విద్యారంగ ,నిరుద్యోగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున సభలకు విద్యార్థులు ,మేధావులు,నిరుద్యోగులు విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉమా మహేష్,శ్రీకాంత్,హరీష్,అరుణ్,అఖిల్, శివాని,కళ్యాణి,తదిరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి ధైర్యాన్నిచ్చి.. నగదు నందించి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*



మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి తరంలో తమతో కలిసి చదువుకుని, ఆటలాడిన ఓ మిత్రుడు కష్టాల్లో ఉన్నాడని తెలుసుకుని ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన బాతరాజు గోపాల్ కొద్ది రోజుల కింద ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా, కూతురు మృతిచెందింది. కుటుంబీకులు గోపాల్ ను ఓఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించగా ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటూ కోలు కుంటున్నాడు. జడ్పీ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తిలో 2003 04 విద్యా సంవత్సరంలో ఆయనతో పాటు పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు రోడ్డు ప్రమాదానికి గురై లేవలేని స్థితిలో ఉన్నాడనే విషయం తెలుసుకున్నారు. తోటి మిత్రుడికి ధైర్యాన్నిచ్చి.. ఎలాగైనా అండగా నిలవాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా పూర్వ విద్యార్థులకు సమాచారం చేరవేసి తోచినంత నగదును సమకూర్చారు. సమకూరిన రూ.30వేలు నగదును గురువారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలతో మెరుగైన వైద్యం తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గోపాల్ కూతురు డింపుల్ చిత్రపటానికి అంజలి ఘటించారు. కూతురిని పోగొట్టుకొని పుట్టెడు శోకంతో ఉన్న ఆయనకు మనోధైర్యాన్ని కల్పించి, ఎప్పుడు ఏ కష్టం వచ్చినా బాసటగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్నేహితులు బోయపల్లి వెంకన్న గౌడ్, బెల్లంకొండ లింగస్వామి, హెచ్చు స్వామి, నందిపాటి మహేష్, రుద్రారపు వెంకన్న, బాగం బద్రీనాథ్, మాదగోని లింగస్వామి, ఐతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

......మర్రు పాండురంగారావు

*చింతపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:*



ప్రకృతిలో లభించే ఇంధన వనరులను వినియోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతోపాటు వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు అన్నారు. తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా గురువారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాండు రంగారావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెట్రోలియం, బొగ్గు,గ్యాస్ వంటి ఇంధనాలు దొరకని పరిస్థితి ఉంటుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఇండ్లు,పాఠశాలలపై సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలన్నారు.ఇంధన వృధాను అరికడదాం- నవ భారతాన్ని నిర్మిద్దాం అంటూ విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సోలార్ ఎనర్జీ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్, మాజి సర్పంచ్‌లు కాయితి జితేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్,ఎస్ఎంసి చైర్మన్ మొరుపోతు రాజేశ్వరి,కాయితి శ్రీనివాస్‌రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె బాటతో విద్యార్థుల బోధన నిలిచింది

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 19:** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా కస్తూర్బా బాలికల విద్యాలయం ఉపాధ్యాయురాలు సమ్మె బాట పట్టడంతో విద్యార్థుల బోధన నిలిచిపోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈనెల 6 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేయడంతో విద్యార్థులకు బోధన పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, విద్యార్థులకు తక్షణమే తరగతుల నిర్వహణ జరిగేలా చూడాలన్నారు.




విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడకుండా తక్షణమే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, ఉపాధ్యాయులు విధులకు హాజరయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామావత్ రాజేష్, రామావత్ చరణ్, మాధవి, శారద, వినోద, పాఠశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# దరణీలో తప్పులు సవరించడానికి... లక్షల్లో డిమాండు చేసిన ఆర్ఐ

### రైతు వద్ద నుండి 50 వేల రూపాయలు తీసుకున్నాడని ఆర్డిఓ ఫిర్యాదు

### రైతును రెండు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్న అధికారులు

### పీఏపల్లి తాహశీల్దార్ కార్యాలయంలో లంచాలు ఇస్తేనే పనులు చేస్తారని రైతుల ఆరోపణలు

### తాహశీల్దార్ కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న విచారణ శూన్యం

**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 19ప్రభాతవార్త:** ధరణిలోనే తప్పులను సవరించడానికి లక్షల్లో ఖర్చు అవుతుందని ఓ రైతు వద్ద ఆర్ఐ 50 వేల రూపాయలు లంచం తీసుకొని రెండు సంవత్సరాలుగా గడుస్తున్నప్పటికీ కూడా పనిచేయడం లేదని రైతు దేవరకొండ ఆర్డివో కు ఫిర్యాదు చేసిన సంఘటన నల్లగొండ జిల్లాలోని పిఏపల్లి తాహశీల్దార్ కార్యాలయం గురువారం నాడు చోటు చేసుకుంది, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా పెద్దఅడిచర్లపల్లి మండలం ఎర్రగుంట తండా గ్రామానికి చెందిన రామావత్ పాండు గతంలో తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమి పట్టా పుస్తకం నెంబర్ గి28250170428, 2ఎకరాల 34 గుంటల విస్తీర్ణం ఉండగా ధరణి పోర్టల్ లో తన పట్ట తొలగించబడడంతో తహశీల్దార్ కార్యాలయంలోని ఆర్ ఐ క్రాంతి కుమార్ ని సంప్రదించగా రికార్డు సరిచేసేందుకు గాను లక్షల రూపాయలు రైతును డిమాండ్ చేయగా బాధితుడు విడుతల వారీగా ఆర్ఐ గూగుల్ పే నెంబర్ కి 28వేల రూపాయలని రెండు దఫాలుగా ఆర్ ఐ కి పంపించాడు మిగతా 22 వేల రూపాయలు నగదు రూపంలో ఆర్ ఐ ఇచ్చినని తెలిపారు,అప్పటినుండి ఆర్ ఐ చుట్టూ ప్రదక్షిణలు చేసే విధంగా తిప్పించుకుంటూ పై అధికారులకు డబ్బులు కావాలంటూ రైతును వేధిస్తూ రెండు సంవత్సరాల నుంచి తిప్పుకున్నాడు పలుమార్లు అడిగిన చేస్తా ఉండు రెండు రోజులు ఆగు అంటూ మాటలు చెప్తూ దాటవేశారు, మరింత డబ్బులు ముట్ట చెప్పాలని లేకుంటే మీ భూమి పట్టా కాదని బాధితులని వేధించాడు బాధితుడు చేసేదేమీ లేక గురువారం రోజు మండలానికి వచ్చినటువంటి ఆర్డిఓ రమణారెడ్డికి ఎమ్మార్వో శ్రీనివాస్ రావుకి వినతిపత్రం ఇచ్చారు తమ భూమిని పట్టా చేస్తా అంటూ నా దగ్గర డబ్బులు తీసుకుని నన్ను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేస్తూ ఆధారాలు చూపించాడు మా భూమిని పట్టా చేయాలని బాధితుడు ప్రాధేయపడ్డాడు ఆర్డిఓ స్పందిస్తూ ఆర్ ఐ పై తగు విచారణ చేసి చర్యలు తీసుకుంటామని నిజంగానే డబ్బులు తీసుకున్నట్లు రుజువు అయితే తగునివేదికని కలెక్టర్ కి అందిస్తామని, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని రైతులు తమ ఆవేదంలో వ్యక్తం చేస్తున్నారు,







# అమిత్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

*చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బోడ స్వామి డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం అయితే ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరి చైతన్య, పెరికే హరిప్రసాద్, రెడపాక విజయ్,మేడిశ్రీను, బాకి శివ, కుడుతాల నాగరాజు తదితరున్నారు.

# సుశీల గోపాలన్ కు ఘన నివాళులు

*చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ నాయకురాలు సుశీల గోపాలన్ వర్ధంతి సందర్భంగా ఐద్వా నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మహిళా హక్కుల కోసం కడవరకు పోరాడారని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పని చేసిన సుశీల గోపాలన్ ను సేవలను మహిళలు, విద్యార్థినీలు మరువకూడదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పి గీత, లక్ష్మి, యాదమ్మ, మంగ,సుజాత, అంజమ్మ, వరలక్ష్మి, జయమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల జెండాలతో నిరసన


*చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం నల్ల రైతు చట్టాలను తిరిగి తీసుకు రావాలనే యోచనను విరమించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ నల్ల జెండాలు, బ్యానర్ లతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు,జిట్ట స్వామి, రైతు సంఘం మండల నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల దర్యాప్తులో బ్యాంకర్స్ పోలీసులకు సహకరించాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర ప వార్
సైబర్ బాధితుల సత్వర న్యాయానికి బ్యాంకర్స్ పాత్ర కీలకం.
నేర నియంత్రణ కొరకు ప్రతి బ్యాంకు వద్ద తగిన భద్రతా,
సిసిటివి కెమెరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలి.




*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 19*
సైబర్ నేరాల నివారణ,బ్యాంకుల వద్ద భద్రత చర్యలపై జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన బ్యాంకు అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లా డుతూ అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను వినియోగించుకొని ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నమో అంతే వేగంగా వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని, స్మార్ట్ ఫోన్ వినియోగం పెరిగి, క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత రోజుల్లో సులువుగా డబ్బులు సంపాదించాలని, ఫిజికల్ కాంటాక్ట్ లేకుండా కేవలం యు.పి.ఐ. మరియు బ్యాంక్ అకౌంట్ లను ఆధారంగా చేసుకొన్న, సైబర్ నేరగాళ్లు తప్పుడు మార్గాలను ఎంచుకొని, అమాయక ప్రజలే టార్గెట్ గా వివిధ రకాల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి బ్యాంక్ సిబ్బంది దర్యాప్తు అధికారులకు సహకరించాలని, నేరానికి గురైన బ్యాంక్ అకౌంట్స్ సంభందించిన పూర్తి స మా చా రా న్ని ఇవ్వాలని సూచించారు. కోర్టు అనుమతితో సైబర్ బాధితులకు చేరవలసిన డబ్బును అకౌంట్ నందు క్రెడిట్ చేసి అట్టి అకౌంట్ ను అన్‌ఫ్రీజింగ్ చేసి సైబర్ బాధితులకు అండగా నిలవాలని సూచించారు. సైబర్ బాధితులు కోల్పోయిన డబ్బు రీఫండ్ అయి నప్పుడే వారిలో పోలీసులపై నమ్మకం పెరుగు తుందని అన్నారు. ముందస్తు నేర నియంత్రణ చర్యల కొరకు ప్రతి బ్యాంక్ లోను హై రేసల్యూషన్ కలిగిన సిసి కెమెరాలను బ్యాంక్ లోపల, బయట పెట్టుకోవాలని అదేవిధంగా ఎ.టి.యం సెంటర్ లలో అమార్చాలని సూచించారు. సెక్యూరిటీ అలారంలు బ్యాంక్ లోను, ఎ.టి.యం సెంటర్ లలో అమార్చాలని అన్నారు. ప్రతి బ్యాంక్ వద్ద భద్రత సిబ్బందిని 24/7 ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. అలాగే కొంత మంది బ్రోకర్స్ వివిధ స్కీం ల ద్వారా అమాయక ప్రజలకు లోన్లు ఇప్పిస్తామని మోసం చేస్తున్నారు, అలాంటి వారిని ముందుగానే గమనించి మాకు తెలియపరచాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఏపికె ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి గాని లేదా [illegible] లో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డీఎస్పీ రమేష్, నల్లగొండ డియస్పి శివ రాం రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ, ఎస్బి సిఐ రాఘవ రావు,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ




# నేడు నల్గొండ గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేయనున్న మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 19** ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరుగుతున్న నల్గొండ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ పోటీలు శుక్రవారం ముగియనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఫైనల్ మ్యాచ్ అనంతరం సాయంత్రం 4 గంటలకు గెలుపొందిన జట్లకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందచేయడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్గనైజర్స్ తెలిపారు. గెలుపొందిన జట్టుకు కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రథమ బహుమతి 2 లక్షల 116 రూపాయల నగదు, షీల్డ్ నల్గొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్వితీయ జట్టుకు 1 లక్ష 116 రూపాయల నగదు, షీల్డ్ అందచేయునునట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మ్యాన్ అఫ్ ది మ్యాచ్ , మ్యాన్ ఆఫ్ ది సిరీస్ తో పాటు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. బహుమతుల ప్రధాన ఉత్సవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ రోజు నిరవధిక సమ్మె

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 19**
నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పదవ రోజు నిరవధిక సమ్మె ఉదృతంగా కొనసాగుతుంది. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా నిరసన తెలిపారు . అదే విధంగా ఈ సంవత్సరం పదవీ విరమణ చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సన్మానం చేశారు. మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు కాండిల్ లతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగ. ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన వినాలని, రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మోసంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాకు న్యాయం చేయాలని లేని యెడల సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. గత సంవత్సరం వీరు చేసిన నిరసన కార్యక్రమాలకు 13.09.2023 న హన్మకొండ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 20 సంవత్స రాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే



అమలు చెయ్యాలని వేడు కుంటున్నారు వీరి యొక్క న్యాయమైన డిమాండ్లు. 1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలి. 2. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. 3. సమగ్ర శిక్ష ఉద్యోగు లలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. 4. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియా మకాలలో వెయిటేజ్ కల్పించాలి. 5. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలి. జిల్లాలో ఉన్న 1111 ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తామని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ , రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ , గౌరవ సలహాదారులు ఎమ్. నీలాంబరి పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి కోశాధికారి పుష్పలత , సాయిల్ ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు వివిధ మండలాల విద్యాధికారులు మరియు రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగిన సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు మరియు వివిధ రాజకీయ పార్టీలు మల్లేపల్లి ఎంఇఓ ఆర్ నాగేశ్వర్ రావు, చందంపేట్ ఎంఇఓ కే చందర్, మాజీ ఎంఇఓ ఈ సంగ్యానాయక్, జూనియర్ లెక్చరర్ ఎన్ చందర్‌బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, బొడ్డు కిరణ్, కత్తుల కాన్షిరాం, ప్రధాన కార్యదర్శి కోడి భీమ్ ప్రసాద్ జిల్లా నాయకులు యాదగిరి, మర్రి శోహాజరై మద్దతు తెలిపారు.

# నల్గొండ ఐటీ టవర్ ద్వారా ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఐఏఎస్ అధికారి భవేశ్ మిశ్రా

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 19*



గురువారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి హైదరాబాద్ రహదారిలో ఉన్న ఐ టి టవర్ ను సందర్శించారు. నల్గొండ నల్గొండ ఐటీ టవర్ చాలా బాగుందని, ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఉద్యోగులను గుర్తించడంతోపాటు, 20 బ్యాచ్ లు గా విభజించి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ కు సూచించారు. అంతేకాక ఐటి టవర్ లో 500 మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో జపాన్ కు చెందిన ఒక కంపెని తన కార్యకలాపాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఐ టి టవర్ లో ఆరి ట్ఫిషియల్ ఇంటెలిజెన్స్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆరి ట్ఫిసియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలను త్వరితగతిన రూపొం దించడమే కాకుండా, కంప్యూటర్ సాఫ్ట్వేర్ పనులు సులభతరం అవుతాయని ఆయన చెప్పారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఐ టి టవర్ మేనేజర్ నాగరాజు, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**చింతపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం,తీదేడు గ్రామానికి చెందిన నారిమల్ల వెంకటయ్య ,సోనాగంటి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుల కుటుంబాలను గురువారం తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నారిమల్ల వెంకటయ్య భార్య నారిమల్ల సుజాతకు వెయ్యి రూపాయలు,25 కిలోల బియ్యం, సోనాగంటి సత్తమ్మ కుమారుడు సోనాగంటి అనంతచారికి వెయ్యి రూపాయలు, 25 కిలోల బియ్యంను అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.గ్రామంలో ఎవరు చనిపోయినా వారి కుటుంబానికి ఇదేవిదంగా ఆర్థిక సహాయం అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు



పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కాయితి శ్రీనివాస్‌రెడ్డి, కొరివి శంకరయ్య ,పల్లెటి నర్సింహ,ఐతమోని వెంకటయ్య, గంటేల రామనాథం, కోన్రెడ్డి రామలింగం, మునగాల రవి,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

**చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఇచ్చిన పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్లకుండా స్థానిక మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీసుల తీరును వారు



తీవ్రంగా ఖండించారు. ముందస్తుగా అరెస్ట్ అయిన వారిలో శేపూరి యాదయ్య, దాసరి నరసింహ, గోలి భాస్కర్, గాలి చంద్రయ్య, తీగల క్రిష్టయ్య, వల్లమల్ల యాదగిరి, దాసరి పెద్ద నరసింహ, నూనె గిరి, బొప్పని ఎల్లయ్య, బెల్లం క్రాంతి, కట్ట బిక్షం తదితరులు ఉన్నారు.




# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్

*బీబీనగర్ డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని , పెరిగన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని, అక్రమ అరెస్టులను నిరసిస్తూరాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా గురువారం గ్రామ పంచాయితీ యూనియన్ నాయకులతో కలిసి పోచంపల్లి చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి,నిరసన తెలియజేసి మండల ప్రజా పరిషత్ అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసు రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాడిశ్రీనివాసు మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అంటూవ్యాధులు అనారోగ్యాలు రాకుండా నిత్యం గ్రామంలో పారిశుధ్య కార్మికులుగా ,మంచినీటి సరఫరా, డ్రైవర్స్ గా వివిధ కేటగీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని అన్నారు. కనీసవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జి ఓ నంబర్ 51నీ మల్టీ పర్పస్ విధానాన్నివెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సరం 34 రోజులు సమ్మె చేసిన సందర్భంలో నేటి ముఖ్య మంత్రి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని సంవత్సరం పూర్తి కావస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే డిసెంబర్ 27 నుండి గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మంద యాదగిరి, అధ్యక్షులు పాశం బాలయ్య, నాయకులు సిల్వర్ రమేష్, కొమ్ము మల్లేష్, తిక్క యాదగిరి, పొట్ట నరసమ్మ ,ఊట్ల లింగమ్మ, పొట్ట ఈశ్వరమ్మ, పొట్ట దేవమ్మ, పొట్ట సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్ డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి మందకిరణ్ మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు అంబేద్కర్ ని అవమానపరిచే ఈ విధంగా ఉన్నాయని అలా మాట్లాడటం తగదు అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో 75వ రాజ్యాంగ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా డా.బి.ఆర్.అంబేద్కర్ గురించి చేసిన అవమానకరమైన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నాయని అన్నారు. మాట్లాడుతూ అమిత్ షా డాక్టర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడుతుండగా ప్రధాని మోదీ అమిత్ షాకు మద్దతు ఇవ్వడం అర్థరహితమన్నారు. అమిత్ షా హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీరాములు, లోకదాసు పవను, ఎల్లయ్య, పాశం బాలయ్య, రామయ్య పాల్గొన్నారు.



## అంబేద్కర్ ను అవమానపర్చిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి.

*మోత్కూర్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం ఆయన మోత్కూర్లో విలేకరులతో మాట్లాడుతూఆయన రాసిన రాజ్యాంగం పుణ్యమా అని ఈరోజు కేంద్రమంత్రిగా ఎంపీగా పదవి అనుభవిస్తూ నిండు పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాతను అవమాన పరిచినటువంటి అమీషాకు బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఆయన మాటలను బట్టి ఆయన యొక్క అగ్రకుల దృహంకారం అనేది బయటపడిందని బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనుకుంటే వెంటనే ఆయన కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించి ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయవలసిందిగా డిమాండ్ చేశారు ఈరోజు ప్రపంచ మేధావిగా అందరివాడిగా అందరివాడిగా మండలాలు పొందుతున్న బాబాసాహెబ్ ను అవమానపరిచి తమకు తమ గొయ్యి తామే తవ్వుకున్నారని ఈ వ్యవహారంతోటి దేశంలోని దళితులు బహుజములు ప్రజాస్వామికవాదులు అందరిని అవమానపరచండి కాబట్టి దానికి తగిన శిక్ష అనుభవించక తప్పదు ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని నోరు అదుపులో పెట్టుకొని బాబాసాహెబ్ విగ్రహం దగ్గర మోకరిల్లి క్షమించమని కోరాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుంటి దేవా బోడ శీను కూరెళ్ల పరమేష్ పురుగుల శీను కోక బిక్షం కూడా శ్రీరాములు శీను పాల్గొన్నారు.



## మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి.

*మోత్కూర్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నాడు ఈ మేరకు మోత్కూరులో స్థానిక హైస్కూల్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంత్యంత వెనుకబడిన మోత్కూరు మండలం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉందన్నారు. గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిన మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడానికి అన్ని అర్వతలు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రమైన భువనగిరి కి ఆలేరు మండలం కేవలం 20 కి.మీ.దూరంలో ఉందని అదే మోత్కూరు 42 కి మీ. దూరంలో ఉందన్నారు. మోత్కూరు రెవిన్యూ డివిజన్ కాకుండా ఆలేరు రెవిన్యూ డివిజన్ చేయడానికి కొంతమంది కుట్ర చేస్తున్నారని తద్వారా మోత్కూరు అన్నిరకాలుగా నష్టపోయే ప్రమాదం ఆందోళన వ్యక్తం చేశారు. రెవిన్యూ డివిజన్ పై మంగళవారం నాడు అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే మందుల సామేల్ కు తమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకై పోరాటాల ద్వారానే రెవిన్యూ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య స్థానిక నాయకులు లింగంపల్లి రఘువర్ధన్, బీసు మధు సిరిగిరి మస్తాన్ నర్సింహ్మా, బిక్షపతి పాల్గొన్నారు.



## ఐక్యంగా ఉండి సమిష్టి కృషితో హక్కులను సాధించుకుందాం

### హిందూ, ముస్లిం ఐక్యత దినోత్సవం గా ప్రకటించాలి ముస్లిం జేపీసీ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

హిందువులు, ముస్లింలు ఐక్యంగా ఉండి సమిష్టి కృషితో హక్కులను సాధించుకుందామని ముస్లిం జేసి నాయకుడు మహమ్మద్ అతార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని బాబు జగజ్జీవన్ రాం విగ్రహం వద్ద ముస్లిం జేపీసీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు పండిత్ రాంప్రసాద్ బిస్మల్, అశ్వాఖ్ ఉల్లా ఖాన్ ల వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించి,హిందూ ముస్లిం ఐక్యత దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ,..స్వతంత్ర సమరయోధులు పండిత్ రాంప్రసాద్ బిస్మల్, అశ్వాఖ్ ఉల్లా ఖాన్ లను ఒకే రోజు ఉరి తీసిన సందర్భంగా వారి స్నేహానికి ప్రతీకగా డిసెంబర్ 19 వ తేదిని హిందూ, ముస్లిం ఐక్యత దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ బర్రె జహంగీర్, పోత్నక్ ప్రమోద్ కుమార్ లు మాట్లాడుతూ1925 ఆగస్టు 9 వ తేదీన కాకోరి గ్రామం వద్ద బ్రిటీష్ ప్రభుత్వ ఖజానా తో వెళ్తున్న రైలు ను దోపిడి చేసి బ్రిటీష్ వారిని ఆర్థికంగా దెబ్బ తీయాలనే ఉదేశ్యం తో జరిగిన ఘటనలో రాంప్రసాద్ బిస్మల్, అశ్వాఖ్ ఉల్లా ఖాన్ లను అరెస్ట్ చేసి చివరికి 1927 డిసెంబర్ 19 వ తేదిన ఒకేరోజు జైల్లలో ఉరి తీయబడ్డారని అన్నారు.తమ ఉరితాళ్లనే పూల మాలగా భావించి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవులు అని కొనియాడారు. అశ్వాఖ్ ఉల్లా ఖాన్ చివరి మాటలు " నాకు ఎలాంటి కోరిక లేదు కానీ నేను చనిపోయిన తర్వాత నాకు వేసే కఫన్ అంటే తెల్ల బట్టపై నా దేశ భూమి యొక్క మట్టిని ఉంచమని చెప్పిన మాటలను దేశ యువత ఒక హిందువు అయిన రాంప్రసాద్ బిస్మల్, ముస్లిం అయిన అశ్వాఖ్ ఉల్లా ఖాన్ ల స్నేహాన్ని ఆదర్శంగా తీసుకుని భారతదేశం లో కలిసి మెలిసి ఉండి ప్రపంచానికే మన ఐక్యత చాటి అభివృద్ధి లో ముందుండాలని పిలుపునిచ్చారు. ముస్లిం ల పవిత్ర పండుగ రాంజాన్ లో రాం హిందూవు ల పండుగ దివాలి లో అలీ ఉందన్న విషయాన్ని గ్రహించి ఐక్యంగా ఉండి సమిష్టి కృషితో మన హక్కులను సాధించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిల్లర్ లు, నాయకులు ఈరపాక నర్సింహా,వెంకట్ నాయక్, పడిగేల ప్రదీప్, సలా ఉద్దీన్, లయిక్ అహ్మద్,పిట్టల బాలరాజ్,అభిద్ అలీ,మహమూద్ ,సాయి,సిరాజ్, యూనుస్,రహీమ్, అమీన్,ఇబ్రహీం,చిన్న, తాడూరి నర్సింహా, కొత్త నర్సింహా, షేఖ్ హమీద్ పాషా ,ముతహ్హార్, ఇస్తియాక్,కరీం,సుజాఉద్దీన్, అసద్,నాజిమ్, లతీఫ్ పాల్గొన్నారు.

## కేరళ ట్రేక్కింగ్ క్యాంపుకు వలిగొండ విద్యార్థి ఎంపిక

*వలిగొండ డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బండారు. చంద్రశేఖర్ 31(గి) యన్. సి. సి బెటాలియన్ నల్గొండ నుండి కేరళ రాష్ట్రంలో డిసెంబర్ 21 నుండి 28 వరకు జరిగే కేరళ ట్రెక్కింగ్ క్యాంపుకు ఎన్నిక అయినందుకు గురువారం కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కుమార్, యన్. సి. సి కేర్ టేకర్ కొంపల్లి.సురేష్, అధ్యాపకులు పరుశురాములు, హనీఫ్, గణేష్,మురళి, వెంకటాచారి, విజయ్,రవి, స్వప్న,మృదుల లు అభినందించారు.



# రాజ్యాంగ పదవుల్లో ఉండి..రాజ్యాంగ నిర్మాతనే అవమానించడమా

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రిఅమిత్‌షాను మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ అన్నారు.గురువారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని అవమానించినట్లు మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమీత్‌షా భారత రాజ్యాంగాన్ని మోడీ మార్చి ఇందుకు జరుగుతున్న కుట్రలో భాగమేనన్నారు. బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల,డాక్టర్ అంబేద్కర్ పట్ల వారికున్న దురుద్దేశం బయటపడిందన్నారు.



అమిత్‌షా వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.అయన వెంట కాంగ్రెస్ నాయకులు జంగిలి లింగయ్యయాదవ్, ఐఎన్టీయూసి పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా,ఎస్సీ సెల్‌పట్టణఅధ్యక్షులు సురే ష్‌తదితరులున్నారు.

## విద్యాబోధన జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమ్మెతో కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐరాష్ట్ర కమిటి పిలుపు మేరకు మిర్యాలగూడ మండలం అవంతీపురంలో ఉన్న కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాల ముందు పుస్తకాలు పట్టుకొనిచదువుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమగ్ర ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించి విద్యార్థులకువిద్యాబోధన జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు పతాని శ్రీను,డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌నాయక్, కుర్రా సైదానాయక్,మండల కార్యదర్శి పుట్ట సంపత్, దీరావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రజా, కుల సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్.

*త్రిపురారం.ప్రభాతవార్త:*



తమ హక్కుల సాధన కొరకు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నా, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనెం దుకు వెళ్తున్న మండలంలోని మాలవ ుహానాడు, గొర్రెల కాపరుల సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచికత్తుపైవిడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు నాయకులు తమ వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం కుట్రపూరితంగా తమ హక్కుల సాధనకు ఉద్యమిస్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం గర్హనీయమన్నారు.

## కులసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

*:మాడుగులపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ఎస్ సి వర్గీకరణకు వ్యతిరేకంగా, గురువారం నాడు, ఇంధిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నా, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరనున్న,మాల మహనాడు నాయకులను అరెస్టు చేసినట్లు, ఈ సందర్బంగా మాల మహానాడు మాడుగులపల్లి మండల నాయకులు తళ్లమళ్ళ సంపత్ మాట్లాడుతూ ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన,ఎస్ సి వర్గీకరణ ను అడ్డుకుని తీరుతామని హెచ్చరించాడు. అరెస్టు అయిన వారిలో మాడుగులపల్లి కీ చెందిన మద్దెల వెంకన్న, గోలి వేణు, జాకటి శివ, రమేష్, జక్కా నాగరాజు లను, వ్యక్తి గత పూచికత్తు మీద విడుదల చేసినట్లు మాడుగులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.




## కస్తూర్బా ఉపాధ్యాయులు సమ్మెకు వెళ్లడంతో తీవ్రంగా నష్టపోతున్న విద్యార్థినీలు

*:మాడుగులపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, వారి సమస్యలపై, గత పది రోజులుగా సమ్మె చేస్తుండడంతో,పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో, సిలబస్ పూర్తి కాక, ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పై అవగహన కల్పించాల్సి న ఉపాధ్యాయులు సమ్మె బాట పట్టడం, ఒక్క టీచర్, ఒక ఏ ఎన్ ఎమ్ సిస్టర్ మాత్రమే ఉదయం పాఠశాలలో అందుబాటులో ఉంటున్నట్లు, మిగిలిన ఉపాధ్యాయులంతాసమ్మెలో పాల్గొనడం తో విద్యార్థిని లు విద్యను నష్టపోతున్నట్లు. హాస్టల్ సౌకర్యాల కొరత, ఒపక్క విద్యార్థుల ఉపాధ్యాయులు సమ్మె బాట తో, తీవ్రంగా నష్టపోతున్నట్లు, ఒక సమస్య తరువాత, మరో సమస్య అన్నట్లు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల పరిస్థితి ని, పట్టించు కునేవారెవరు ,కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు దాదాపు అందరు కాంట్రాక్టు ఉద్యోగులు కావడం, వారు ఉద్యోగ భద్రత, రెగ్యులరైజ్ కోరుతూ, రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మధ్య పేద విద్యార్థినిల చదువులు నష్ట పోతున్న పట్టించు కునేవారెవరు అని పాఠశాల విద్యార్థినిలు, వారి తల్లి దండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పై పాఠశాల ఎస్ ఓ ను ఫోన్ లో సంప్రదించగా ఫోన్ ఎత్తడం లేదని, ఈ విషయం పై ఉన్నతధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

*:మాడుగులపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



మాడుగులపల్లి మండలంలోని చెరువులల్లి గ్రామానికి చెందిన అల్లంపల్లి రమణమ్మ గత కొంత కాలం అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా, ఆర్థికసాయం కోసం ముఖ్యమంత్రి సహానిధికి దరఖాస్తుచేసుకోగా 21000 ల రూపాయల చెక్కు మంజూరు కాగా, బి ఆర్ ఎస్ పార్టీ,రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 21 వేల చెక్కును గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన లబ్ధిదారుకు అందజేశారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువనాయకులు చెరుకుపల్లి రాజు,వల్లపుదాస్ జనార్ధన్,కంచర్ల శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా రాపుల నిర్మాణం

*:మాడుగులపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రతిష్టత్మాకంగా,ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవతో, మాడుగులపల్లి, ఇందుగుల మీదుగా పాములపాడు వరకు మండలకేంద్రానికి నిత్యం, వారి వారి అవసరాల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం, పెరిగిన ప్రజల అవసరాల దృష్టా, మాడుగులపల్లి నుండి పాములపాడు వరకు చేపడుతున్న రోడ్డు వెడల్పు, రోడ్డు కు, ఇరు వైపులా నిర్మించే,రాపుల నిర్మాణంలో , గూణల మధ్యలో వేసే నాన్యత లేని సిమెంట్, ఇసుకకు బదులు డస్ట్ ను, వాడుతూ, కనీసం రెండు రోజులు కూడా క్యూరింగ్ చేయకుండా మరునాడే వేసిన కాంక్రిట్ పై మట్టి పోసి చదును చేయడాన్ని గ్రామస్తులు ప్రశ్నించగా సమాధానం చెప్పే వారే లేరని గ్రామస్తులు స్థానిక కూలీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇకనైనా సంబంధిత డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు స్పందించాలని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఇందుగుల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.






## అరెస్ట్‌లతో అందోళనలు అపలేరు

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



అరెస్ట్‌లతో వర్గీకరణ వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమాన్ని అపలేరని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు.గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపు నేపథ్యంలో ముందస్తు పోలీసులు అరెస్ట్ చేయడాన్ని అయన తీవ్రంగా ఖండించారు.అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్‌లున్నారు.

## మిర్యాలగూడలో పలువురు ఎస్ఐల బదిలీ

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

మిర్యాలగూడ సర్కిల్ పరిధిలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా శరత్‌చంద్రపవార్ గురువారం ఉత్తర్వులుజారీ చేశారు. మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తున్న బండి మోహన్‌బాబుని నల్లగొండ విఅర్‌కు అటాచ్ చేసి డిటిసిలో పనిచేస్తున్న చల్లా శ్రీనివాస్‌ను ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓగా బదిలీ చేశారు. మిమిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ సుధీర్‌కుమార్‌ని విఅర్‌కు పంపగా విఅర్‌లో ఉన్నసైదిరెడ్డిని మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐగా బదిలీ చేశారు. విఅర్‌లో ఉన్న సిహెచ్ వెంకటేశ్వర్లుకు మిర్యాలగూడ రూరల్ అటాచ్‌ఎస్ఐగా పోస్టింగ్ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్‌కు సందీప్ ఎంపిక

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సిఎం కప్ కబడ్డీ క్రీడలకు మిర్యాలగూడ మండలం త దకమళ్ల గ్రామానికి చెందిన పోలగాని సందీప్ ఎంపికయ్యారు. ఈనెల మహబూబ్‌నగర్ జిల్లాలో 27 నుండి 30 వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు తరుపున పాల్గొనున్నట్లు పిఇటి లెనిన్‌బాబు తెలిపారు. సందీప్ ఎంపిక కావడం పట్ల సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## నూతన సంవత్సర సంబరాలు అంటూ మద్యం సేవించి రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



నూతన సంవత్సరం వేడుకలు అంటూ శృతిమించి ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్ రాజుఅన్నారు. గురువారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 31న మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తామన్నారు. డీజేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదని, వేడుకల పేరిట మద్యం తాగి రోడ్లపైకి వస్తే, అడవారి పట్ల అసభ్యంగాప్రవర్తించినా, వేధించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను స్నేహితులు కుటుంబ సభ్యులతోనే ఇళ్లలోనేసంతోషంగా జరుపుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అయన వెంట సిఐలు కరుణాకర్, పి.నాగార్జున, ఎస్ఐ సుధీర్‌కుమార్‌లున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాందే



*తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రజా పాలనలో రైతులు సంబరాలు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ అన్నారు. గురువారం నాడు తిరుమలగిరి మండలం సిద్ది సముద్రం గ్రామ పంచాయతీ ఐ కె పి సెంటర్లో రైతులకు బోనస్ జమ ఆయన సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు పండుగా సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగానే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న హామీని అమలు చేశారని అన్నారు. ఈ అమలుతో ప్రతిపక్ష పార్టీలకు చెంప చెల్లుమన్న విధంగా జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు బిఆర్ఎస్ పార్టీ చెందిన కొంతమంది ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని ఉద్దేశంతోనే తప్పుడు సమాచారాన్ని ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా రని అన్నారు. ప్రజలు ఇప్పటికైనా అటువంటి తప్పుడు సమాచారాన్ని నమ్మ వద్దని అన్నారు. ఎన్నికల్లో వచ్చిన ప్రకారం ఉచిత బస్సు, 500 గ్యాస్, ఉచిత కరెంటు, రెండు లక్షల రైతులు రుణమాఫీ నీ ఏకధాటిగా అమలు చేశారని ఆయన అన్నారు. త్వరలో కూడా సంవత్సరానికి భూమిలేని కూలి రైతులకు 12 వేల రూపాయల భృతిని త్వరలోనే అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారని అని అన్నారు. ఇప్పటికే అన్ని హామీలను అమలు చేశారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సా మేలు నాయకత్వంలో తిరుమలగిరి మండలం సంవత్సరం కాలంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందని ఆయన అన్నారు , రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు 500 రూపాయల బోనస్ ను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సహకారంతో ఖాతాలో జమ కావడం పట్ల రైతులు తమ హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలను చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మందుల సామేలు కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మి లాల్ నాయక్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, ఎన్ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు రావు, గ్రామ శాఖ అధ్యక్షులు రవి నాయక్, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు నాగన్న, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, హీరు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కిష్ట నాయక్, సంతు సేవాలాల్ కమిటీ అధ్యక్షులు రాములు నాయక్, రాజశేఖర్, మామిడాల గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి లింగయ్య, మర్రికుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయక్, భూక్యా కుమార్, కె ఆర్ కె తండ గ్రామ పార్టీ అధ్యక్షులు సైధ నాయక్ , బిక్షం,తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.




## ఏపీజీవీబీ బ్యాంక్ టిజిబి బ్యాంకు గా సేవలు

*తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్రంలో ఏపీజీవీబీ బ్యాంకుగా ఇప్పటివరకు సేవలందిస్తూ ఉన్న ఈ బ్యాంకు జనవరి 2025 నుండి టి జి బి బ్యాంకులో విలీనం అవుతూ హైదరాబాదులో ప్రధాన కార్యాలయం నిర్వహిస్తూ తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా సేవలన్నాయి అంది స్తుంది తెలంగాణ రాష్ట్రంలో 493 కార్యాలయాల సేవలు టి జి బి బ్యాంకులో ద్వారా సేవలు నిర్వ హిస్తారు అని తిరుమలగిరి బ్రాంచ్ మేనేజర్ కే సురేష్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు వినియోగదారులకు అంతరాయం కలుగుతుంది కాబట్టి దీనిని అర్థం చేసుకోవాలని వారు కోరారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం కోసం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే

*తుంగతుర్తి.డిసెంబర్ 19. ప్రభాతవార్త*

రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం కోసం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి ధరణి పోర్టల్ ను రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ( బి ఎన్ ) అన్నారు గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ధరణి పోర్టల్ లోని లోపాలను సరిదిద్దుతూ కొత్త ఆరోవర్ భూభారతి చట్టాన్నితీసుకువచ్చి రూపుదిద్దడం జరిగిందని అన్నారు సామాన్యుల బుహక్కుల పరిరక్షణకు ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని లక్షలాదిమంది రైతులను నాన్న తి ప్పలు పెట్టినటువంటి దినేటితో తొలగించబడిందని అన్నారు 2014 ముందు ప్రభుత్వ భూమి రికార్డులలో ఉండి ఆ తర్వాత అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలనే ఏకైక లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు ఈ చట్టాన్ని రూపొందించినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులురేవంత్ రెడ్డి గారికి.ఉపముఖ్యమంత్రి వర్యులు.బట్టి విక్రమార్క గారికి. గౌరవ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే తుంగతుర్తి గౌరవ శాసనసభ్యులు మందుల సామిల్ గారు నిండు అసెంబ్లీలో గొట్టిపర్తి గ్రామంలో ఉన్నటువంటి కేతిరెడ్డి కాలువ గురించి మాట్లాడి 13 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు గత 40 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క శాసనసభ్యుడు కేతిరెడ్డి కాలువను పట్టించు కొని పాపాన పోయారని ప్రస్తుత ఎమ్మెల్యే మందుల శామ్యూల్ గారు కాల్వ మరమ్మత్తులు చేయించి 150 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వస్తుందని సాగునీరు త్రాగునీరు అందించాలని ఏకైక లక్ష్యంతో దాన్ని మంజూరు చేయించినందుకు గొట్టిపర్తి గ్రామ రైతులు తుంగతుర్తి మధిరాల గ్రామ రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం

*. తుంగతుర్తి డిసెంబర్ 20. ప్రభాతవార్త*




ఉషోదయ లేజర్ ఐ హాస్పిటల్ రాయపురం నకిరేకల్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినం దనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచన చేశారు ఎవరికైతే దృష్టిలోపం ఉందో వారిని గుర్తించి వివరాలు తీసుకున్నారు ప్రతి మనిషికి కళ్ళు ప్రధానమని అట్టి కళ్లను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బాల్యం నుంచే దృష్టిలోపం సరిదిద్దడం వల్ల పిల్లల భవిష్యత్తు బాపుంటుందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల సిబ్బంది సంధ్య. దివ్య. రాజుతోపాటు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కోట వెంకట గోపాల్. అంబటి రమేష్. తడకమళ్ళ సురేష్.హిరోజీ. తదితరులు పాల్గొన్నారు

## సీ సీ కెమెరాలు పని చేయడం లేదు అనేది అవాస్తవం

*నాగారం డిసెంబర్ 19 ప్రభాతవా*

నాగారం బంగ్లాలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు అనేది అవాస్తవం అని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే నాగారం బంగ్లాలో దొంగతనం జరిగిన రోజు ఓ పత్రికలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని వ్రాయడం బాధాకరమైన విషయం అని అన్నారు. గత వారం రోజుల సీసీ పుటేజిని పరిశీలించి సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అనేది నిర్ధారించుకోవచ్చని అన్నారు. పత్రికల్లో వార్తలు వ్రాసే ముందు పూర్తి సమాచారం తెలుసుకొని రాయాలని సూచించారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న రైటర్ శేఖర్ కానిస్టేబుల్స్ నారాయణరెడ్డి కమల్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిపక్ష ఎమ్మెల్యే కేటీఆర్ పై ఏసీబీ అక్రమ కేసు పెట్టడం హేమమైన చర్య

*తుంగతుర్తి.డిసెంబర్ 19. ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ మీద ఈ ఫార్ములా కార్ రేసింగ్ ప్రోగ్రాం లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేస్తూ ఏసీబీ అక్రమ కేసు నమోదు చేయడా నీ తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు ప్రతిపక్ష పార్టీ నాయకులు సమస్యలను లేవనెత్తితే వారి మీద అక్రమ కేసులు బనాయిస్తూ ప్రభుత్వం కాలయాపనతో పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిని మరిచి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేల మీద అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. తునికి సాయిల్ గౌడ్.గాజుల యాదగిరి. గోపగాని శ్రీను పాల్గొన్నారు

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిషా దిష్టిబొమ్మ దగ్ధం

*తుంగతుర్తి.డిసెంబర్.19 ప్రభాతవార్త*

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలకు చేసినందుకునిరసనగా గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా దళిత సామాజిక వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పి. వారి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం కల్పించిన టువంటి చట్టసభల్లో ఉంటూ అంబేద్కర్ గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్.యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి రంజిత్. కొండగడుపుల నవీన్. సింగిల్ విండో డైరెక్టర్ యా కన్నా. పెద బోయినఅజయ్.ముత్యాల వెంకన్న. అక్కినపల్లి రాములు. బత్తుల జలంధర్. బొంకూరి నాగయ్య. బొంకూరి రవి.తదితరులు పాల్గొన్నారు



# శివలింగంకు హ్యూమన్ రైట్స్ డిఫెండర్ జాతీయ అవార్డు

*మోటకొండూర్ ప్రభాత వార్త డిసెంబర్ 19*

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో మండల కేంద్రానికి చెందిన సురుపంగ శివలింగం హ్యూమన్ రైట్స్ డిఫెండర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత శివలింగం మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా దళిత మానవ హక్కుల ఉద్యమంతో ప్రారంభమై ఉపాధి హామీ చట్టం సమగ్ర అమలుకు గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అనేక కార్యక్రమాలు జరపడం, దళిత గిరిజన చట్టాలు అమలుకోసం చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు వచ్చిందని తెలిపారు ఈ అవార్డు కూడా దళితులు మరియు ఉపాధి హామీ కూలీలకు, అసంఘటిత రంగ కార్మికులకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు కరోన సమయంలో వేలాది




మాస్కులు, బియ్యం, వంట సరుకులు, కూరగాయలు, సబ్బులు, సానీజైజర్లు పంపిణీ చేయడం ఎంతో తృప్తిని ఇచ్చిందని , అనేక కూలీల సంఘాలు ఏర్పాటు చేయడం, ఆయా సంఘాలను బలోపేతం చేయుటకు శిక్షణలు ఇప్పించడం ఎంతో సంతోషాన్ని కలుగజేసింది అని అన్నారు ఈ అవార్డు రావడం మరింత భాధ్యతను పెంచిందని దీనికి సహాకారాన్ని అందించినవారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# భవిష్యత్తులో కబడ్డీ క్రీడాకారులకు మంచి అవకాశాలు వస్తాయి

*ఆలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త*

భవిష్యత్తులో కబడ్డీ క్రీడాకారులకు మంచి అవకాశాలు వస్తాయని జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 50వ జూనియర్స్ బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి 256 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో సెలెక్ట్ అయిన బాల బాలికల జిల్లా జట్టు ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు అక్కింపేట బాలికల స్పోర్ట్స్ హాస్టల్లో



జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని అన్నారు బాలుల జట్టు ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు జనగామలో జరుగు రాష్ట్ర కబడి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కబడ్డీ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి గంధ మల్ల కుమార్, సహాయ కార్యదర్శి చింతం విజయ్ కుమార్, జింతు నరేష్, యాట సందీప్, వ్యాయామ ఉపాధ్యాయులు రమణ, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు అందజేత

*.ఆలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ఆలేరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఊర్సు మల్లేశం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరులో 436 రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్నారు కొద్ది రోజుల క్రితం ఉర్సు మల్లేశం మరణించడంతో నామిని అయిన మల్లేశం భార్య అంజమ్మకు రెండు లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును ఆలేరు శాఖ బ్యాంకు మేనేజర్ సిహెచ్ రామకృష్ణ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయిం చుకున్నట్లయితే ఖాతాదారుడికి ఏమైనా వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇక్కుర్తి ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర అకవరపు విజయలక్ష్మి పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలకు సిరివల్లి ఎంపిక

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*



50వ జూనియర్ జిల్లాస్థాయి కబడ్డీ బాల బాలికల సెలక్షన్స్ జడ్పీహెచ్ఎస్ ఆలేరు క్రీడ మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ క్రీడల్లో యాదగిరిగుట్టకు చెందిన గుడాల సిరివల్లి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సిరివల్లి తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైనందుకుగాను ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆరుట్ల కిషోర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా చట్టాలపై అవగాహన

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట మండల పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్లో గృహ హింస చట్టం, పనిచేసే చోట మహిళల పట్ల లైంగిక వేధింపుల చట్టం, శిక్షలు అంశాలపై అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఇతర మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత అవగాహన కల్పించి, వివిధ శాఖలలో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని తద్వారా పనిచేసే చోట మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే శిక్షలు అమలు అయ్యేటట్లు చేయాలని తెలిపారు. సంఘములో గృహ హింస నిరోదించటములో అందరూ కృషిచేయాలని తెలిపారు. సార్ప్ ఎన్.జి.ఒ డా. ప్రమీల, భువనగిరి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.జయ, యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి, కార్యదర్శి శ్రీహరి, ప్యానల్ లాయర్ జి. నాగేంద్రమ్మ, సీనియర్ న్యాయవాది రాజిరెడ్డి, మండల పంచాయత్ అధికారి సలీం, సఖి అడ్మిన్ లావణ్యాలు సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

## -జడ్పి సిఇఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తున్న చేసుకున్న అర్హులైన లబ్దిదారులఎంపికకు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన సర్వే జరుగుతున్నతీరును, పంచాయతీకార్యదర్శులు సేకరిస్తున్న సమాచారాన్ని, ఆన్లైన్లో అప్లోడ్ చేయడం, సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలోగాఎలాంటి తప్పులు లేకుండా సర్వేని పూర్తి చేయాలన్నారు. అయన వెంట ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, పంచాయతీ కార్యదర్శిపాక రాజశేఖర్‌యాదవ్‌లున్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని బకాల్‌వాడ జిల్లా పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాలను ప్రతీక్ పౌండేషన్ సీఈవో గోనారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన పదవతరగతి విద్యార్థుల విద్యాసామర్థ్యాలపరిశీలిన, సిలబస్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ కొరకునిర్దేశిత లక్ష్యాలను నిర్ధారించుకొని ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. పదవ తరగతి పరీక్షలో మంచి ఫలితాలనుసాధించి బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. అయన వెంట ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగా రమేష్, ఎంఇఓ బాలునాయక్, మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులున్నారు.



## యాదగిరి గుట్ట వార్త

# తుర్కపల్లి మండలంలో నూతన బూత్ కమిటీల ఎన్నిక

*తుర్కపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామం లో 51 వ బూత్ అధ్యక్షునిగా దొనికల ప్రభాకర్, గంధమల్ల గ్రామంలో 57,58,60 వ బూత్ అధ్యక్షులుగా భీ నరసింహులు, బోళ్ల జంగిర్, శోభన్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా. ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనగా బూత్ అధ్యక్షులను అభినందిస్తూ నియామక పత్రాలను అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ జెండా ఎగరావేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ , ఎన్నికల పరిశీలకులు గోనె కృష్ణ, భీన్నారం కనకయ్య దళిత మోర్చా మండల అధ్యక్షులు బర్ల లచ్చయ్య, కొండాపూర్ మాజీ అధ్యక్షులు గోనె విజయ్, తాటికొండ ప్రకాష్, యెయ్యముల కనకరాజు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ.

*రాజాపేట డిసెంబర్ 19 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలో గురువారం సిపిఐ 100 సం వత్సరాల ఆవిర్భావ ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. ఈనెల 30వ తేదీన నల్గొండ ఎన్జి కాలేజీ గ్రౌండ్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# ఘనంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*ఆలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణంలో బలిదే రాములు గృహంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి శంకర్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, నేత చింతపండు సుదర్శన్ పటేల్ ,గోపరాజు వాసు తదితరులు పాల్గొన్నారు



# శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిన తిరుప్పావడ సేవ ఉత్సవం



మేళ్లచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా పులిహోరతో స్వామివారి, అమ్మవారి ఆకా రములను తయారు చేసి తిరుప్పావడ సేవ ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నాల్గవ పాశురపఠనము, పారాయణములు, సహస్రనామ అ ర్చనలు, హారతులు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభ వంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేం చేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రి యా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా ల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు,మో హన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యు లు, తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవశివా చార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 1.82 లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని పకడ్బందీగా అడ్డుకట్ట

### అదనపు కలెక్టర్ రాంబాబు



నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలో 1.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పరసు రాంబాబు తెలిపారు, ఆయన గురువారం నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 75 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం, 1.07 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, కొనుగోలు చేసిన ధాన్యానికి 421 కోట్ల రూపాయల రైతులకు చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు 352 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మిగిలిన మొత్తాన్ని శనివారం వరకు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు, జిల్లాలోగత సంవత్సరం సీఎంఆర్ ధాన్యం బకాయిలు ఉన్న 65 మిల్లులకు ఈ సంవత్సరం ధాన్యం ఇవ్వకుండా నిలిపివేసినట్లు, జిల్లాలో 49 మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించినట్లు, ప్రభుత్వా నిబంధనల మేరకు బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన మిల్లులకు మాత్రమే సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయించినట్లు వివరించారు, గతం కన్నా తక్కువ మిల్లులకు సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయి ంచడంతోమొట్టమొదటిసారిగా జిల్లా నుండి ఇతర జిల్లాలకు ధాన్యాన్ని పంపినట్లు తెలిపారు, హుజూర్నగర్, కోదాడ ప్రాంతాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు, కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడానికి రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నకిలీ ధాన్యంకొనుగోలునునియంత్రించామన్నారు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ధాన్యాన్ని పకడ్బందీగా కట్టడి చేసినట్లు వెల్లడించారు, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన మట్టపల్లి, గొండ్రియాల, చింత్రియాల, పులిచింతల, దొండపాడు, రామాపురం తదితర ప్రాంతాలలో ఇతర రాష్ట్రం నుండి అక్రమంగా ధాన్యం రాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మట్టపల్లి లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురగిసైదులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, డిపిఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



నేరేడుచర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త.

. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు ఆయన గురువారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషాముక్తభారత్ ప్రోగ్రాం పోస్టర్స్ ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగాలని మంచి సమసమ్మాజ నిర్మించాలని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును కోల్పోవద్దని కోరారు, వైద్యాధికారినిపున్న నాగిని మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు . కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి , ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎన్ రాజ్యలక్ష్మి, ఏ యశోద, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పోలీస్ శాఖ వైద్యశాఖ సిబ్బంది అంగన్వాడి టీచర్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు అమానుషం

నేరేడుచర్ల డిసెంబర్ 19..ప్రభాతవార్త.

భారతీయుల ఆరాధ్య దైవం అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు అమానుషమనిబీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు గురువారం ఆయన అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నల్ల చొక్కా ధరించి నేరేడుచర్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన మాట్లాడుతూ... కొందరికి అంబేద్కర్ అంటే నచ్చకపోవచ్చు అని కానీ ప్రస్తుతం స్వాతంత్ర స్వేచ్ఛ వాయువుల పీలుస్తున్న ప్రతి భారతీయుడి ఆరాధ్య దైవం అంబేద్కర్ అన్నారు కేంద్రహోంశాఖ మంత్రి అయ్యుండి ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదేపదే స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా అని వ్యాఖ్యా నించడం అంబేద్కర్ ని అవమా నిం చడమే అని పేర్కొన్నారుఈ కార్య్ర కమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మాల మహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, ఏఐఎ స్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రాజు వెంకట్, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు రాజేష్ ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ వనపట్ల శోభ వాసా చైతన్య కొదమగుండ్ల నాగరాజు పత్తిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీకి జక్కుల సుశాంత్ గౌతమ్ ఎంపిక



బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీకి జక్కుల సుశాంత్ గౌతమ్ ఎంపిక హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించిన సీఎం కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ జిల్లాస్థాయి పోటీలో హుజూర్నగర్ కి చెందిన జక్కుల సుశాంత్ గౌతం అండర్ 19 విభాగంలో డబుల్ విభాగంలో జోడి అభిరామ్ తో మొదటి స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధించాడు. అలాగే అండర్ 19 విభాగం సింగిల్స్ లో రెండవ స్థానం పొంది రజత పతకం సాధించి సింగిల్స్ డబుల్స్ విభాగంలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు ఎంపికయ్యాడు. రెండు పతకాలు పొందిన జక్కుల సుశాంత్ గౌతమ్ ను సూర్యాపేట జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుతోట రంగారావు,కోచ్ లల్లు, ఇతర పీడీలు అభిన ందనలు తెలియజేశారు. కాగా జక్కుల సుశాంత్ గౌతమ్ గత సంవ త్సరంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికై రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. ఈ ఏడాది జరిగే బ్యాడ్మింటన్ పోటీల్లో మరోసారి రాష్ట్రస్థాయి పతకాన్ని సాధిస్తాడని ఆయన తండ్రి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు ఆశాభావం వ్యక్తం చేశాడు. జిల్లా స్థాయిలో బహుమతి పొందిన జక్కుల సుశాంత్ గౌతమ్ కు ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు అభినందనలు తెలిపారు.

# హుజూర్ నగర్ వార్త

## మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షునిగా శెట్టి రామచంద్రరావు

మేళ్లచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు భూలోకరావు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి క్రీడాకారుల సమావేశంలో కబడ్డీ మండల అసోసియేషన్ అధ్యక్షునిగా శెట్టి రామచంద్రరావును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి సురేష్, కాకునూరు ప్రవీణ్‌రెడ్డి, కార్యదర్శులుగా మొర్రి మేకల బసవయ్య, బత్తుల మోహన్, భూతం గోపి, కోశాధికారిగా ముడెం శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బత్తుల బాలస్వామి, శేషం గోపి, ఓరు ్చ నరేష్, మాద్దుల రవిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర సంఘ కార్యదర్శి కర్తయ్య, పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఆటలో మేళ్లచెరువు అగ్రస్థానంలో ఉండాలి

మేళ్లచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన క్రీడాకారుల సమావేశంలో కబడ్డీ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు భూలోకరావు మాట్లాడుతూ కబడ్డీ ఆటలో మేళ్లచెరువు మండలం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండాలని కోరారు. రాష్ట్రంలో కబడ్డీ ఆటలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారం ఉంటుందని అన్నారు. మండలంలోని యువకులంతా, విద్యార్థులంతా కబడ్డీ ఆటల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన మండల కమిటి సభ్యులందరినీ సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కర్తయ్యతోపాటు మండల నూతన కమిటి సభ్యులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి

మేళ్లచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నషాముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్అధికారి దేవిశెట్టి రమణ మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మాదక ద్రవ్యాల నివారణ గు రించి వివరించారు. విద్యార్థులంతా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో కాకుమానువెంకటరెడ్డి, పొసగండ్ల నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలను అందించాలి

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న తమకు కనీస వేతనాలను అందించాలని కోరుతూ గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డిలకు మున్సిపల్ కార్మికులు విన్నవించారు. గత ఏళ్ల తరబడి తాము చాలీ చాలని వేతనాలతో వివిధ రంగాల్లో కార్మికులుగా పనిచేస్తున్నామన్నారు. తమ సేవలను గుర్తించి కనీస వేతనం రూ.22 వేలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.లావణ్య, లక్ష్మమ్మ, సత్తమ్మ, పద్మ, చంద్రమ్మ, పద్మ, యాదమ్మ, లక్ష్మయ్య, విజయ, అనిత, శ్యామల, యాదయ్య, అనిత, సునిత, లింగమ్మ, స్వప్న, జాన్సీ, పాపమ్మ, మల్లీశ్వరీ, అశ్విని, యాదయ్య, పారిజాత, ముత్యాలు, మైసమ్మ, పారిజాత, జయమ్మ, సంపూర్ణ, పారిజాత, అశ్విని తదితరులున్నారు.

## సర్వేల్ గురుకుల ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త




సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి శివరాత్రి సామోల్‌తో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు వంట పనులు చేయించడం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ ధర్నా విజయాన్ని తెలుసుకున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఆందోళన కారులను శాంతింపజేసి సమస్యలను కలెక్టర్‌కు విన్నవించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేసిన కలెక్టర్ సర్వేల్ గురుకులంలో 8వతరగతి చదువుతున్న విద్యార్థి శామ్యూల్‌కు రాగి జావ పడి తీవ్రంగా గాయపడిన సంఘటనకు బాధ్యులైన ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ లోపంతోనే జరిగిందని పేర్కొంటూ ప్రిన్సిపల్‌ను జిల్లా కలెక్టర్ హన్మంతరావు గురువారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలో జరిగే సిపిఐ వందేళ్ల ఆవిర్భావాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన అనేక ఉద్యమాలను నిర్వహించిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. నల్లగొండ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, కొండూరి వెంకటేశం, పిల్లి శంకర్, రొండి నర్సింహా, ఎస్‌ఎ.రహమాన్, బద్దుల సుధాకం యాదవ్, వెంకటేశం, కొక్కు సైదులు, ఎడెల్లి శ్రీను, బోదుల యాదయ్య, ఇరిగి సంజీవ, ఆరుట్ల బాబు, కొరగోని ఈశ్వర్, వెంకటయ్య తదితరులున్నారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త



ఇటీవల వెలువడిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన చౌటుప్పల్‌కు చెందిన పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ గురువారం టి.పిసిసి అధ్యక్షులు మహేష కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి వారికి పలు సూచనలు చేసినట్లు రమేష్‌గౌడ్ తెలిపారు.

## అరెస్టులతో ఉద్యమాలను నిలువరించలేరు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



అక్రమ అరెస్టులో ఉద్యమాలను నిలపుదల చేయలేరని అంబద్కేర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలీబ్ రోషన్ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన మాల మహానాడు నాయకులను పోలీసులు గురువారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాలలను అణచివేయాలన్న కుట్రలకు కాంగ్రెస్ పూనుకుంటుందని, ప్రజా ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందన్నారు. అరెస్టు అయిన వారిలో గుండమల్ల మల్లేశం, మహేశ్వరం స్వామి, గుండమల్ల రమేష్, గుండమల్ల లింగస్వామి, కిరణ్‌కుమార్, చల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**- విద్యార్థులకు అవగాహనతోపాటు ర్యాలీ నిర్వహించిన అధికారులు**

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ పట్టణంలో గురువారం నషా ముక్త్ భారత్ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపివో ఆర్.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిడిపివో ఆర్.వెంకటలక్ష్మి, ఎస్ఐ జి.ముత్తయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవిస్తే ఎన్నో అనర్థాలు జరగడమే కాకుండా ఆరోగ్యాలు దెబ్బతింటాయని అన్నారు. మత్తు పదార్థాల అమ్మకాలు ఎక్కడైనా ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని, సమాజంలో హాని కలిగించే మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోటు జయవాణిదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ, చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది సాయి, వంశీ, అంగన్వాడి టీచర్ శాంతారాజ్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి లో పార్టీ బలోపేతానికి,బిజెపి బూత్ కమిటీల నియామకం

, డిసెంబర్ 19మాడుగులపల్లి.

మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలోబి జె పి (భారతీయ జనత పార్టీ ) బూత్ అధ్యక్షులను నియమించడం జరిగింది, 240 బూత్ అధ్య క్షునిగా ఎర్రమాద సాయి రెడ్డి, 241 వ, బూత్ అధ్యక్షునిగా చీమట మహేష్ ను ఎంపిక చేయడం జరిగినట్లు .మండల అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహా తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి మాధవరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, బి జె పి మాడుగులపల్లి మండల అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహా, వెంకట్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఇటికాల జాన్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు దారమళ్ల నాగరాజు చెర్వుపల్లి మాజీ బూత్ అధ్యక్షులు సైదులు, మర్రి సైదులు, వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.






## ఎంపిడిఓ కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త




గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ఇందిరా పార్కు వద్ద ధర్నాకు పోతున్న గ్రామ పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషాలు మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో పారిశుద్ధ్య రంగంలో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందిచాలన్నారు. అనంతరం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మా ంద్ర శ్రీను, పాపయ్య, ఎర్ర పెంటమ్మ, లక్ష్మమ్మ, మంగమ్మ, నరసింహా తదితరులున్నారు.

## విశ్వకర్మ మనుమయ సంఘానికి కంప్యూటర్ బహుకరణ

చౌటుప్పల్, డిసెంబర్, 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ విశ్వకర్మ మనుమయ సంఘానికి హెచ్‌ఆర్‌సి రైట్ టూ ఇన్ఫర్మేషన్ ట్రస్టు సమకూర్చిన రూ.35 వేల విలువచేసే కంప్యూటర్‌ను హెచ్‌ఆర్‌సి ట్రస్టు జిల్లా అధ్యక్షులు చెన్నోజు నర్సింహాచారి గురువారం మనుమయ సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహాచారిని మనుమయ సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పోలోజు సత్యనారాయణచారి, మాజీ అధ్యక్షులు మండలోజు భిక్షమాచారి, పోలోజు రామాచారి, వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి కోశాధికారి దేవరకొండ నర్సిహాచారి, పోలోజు నగేష్‌చారి, బొల్లోజు విశ్వరూపాచారి, పంతంగి శివకుమార్‌చారి, దేవరకొండ నవీన్‌చారి, అనుమోజు మచ్చగిరిచారి, దేవరకొండ బాబు చారి తదితరులున్నారు.

## జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు ఎమ్మెల్సీగా అవకావం కల్పించాలి

చౌటుప్పల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు.బిసిల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పోరాటాలు చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్‌కు సిఎం రేవంత్‌రెడ్డి సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తూర్పాటి శంకర్, చింతల సాయిలు, అంతటి రాము, పెద్దగోని రమేష్‌గౌడ్, సుక్క సుదర్శన్, పందుల వెంకటేశం తదితరులున్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా నామిరెడ్డి ధర్మారెడ్డి-వసంత దంపతులు, కుమారుడు శశిధర్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాన నిర్వాహకులు నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, సప్వోజు మల్లేశం, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, పాశం భరత్, శ్రీకాంత్, రవి, పోల్దాదాస్ రాజు, శ్రీశైలం, దేశగోని రాజు, మేకల అనిల్, శ్రీకాంత్,రాకేష్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, సన్నిద్‌చారి, హర్ష, మణికంఠ తదితరులున్నారు.

## బోనాలతో కలెక్టరేట్ ముందు ధర్నా

### దుర్గామాతకు మొక్కులు చెల్లించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని బోనాలు ఎత్తి నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు. గురువారం 10వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు బోనాలెత్తుకొని దీక్షా శిబిరం నుండి నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం రాయగిరిలోని లక్ష్మీనరసింహస్వామి ఆర్చి వద్ద కాసేపు నినాదాలు చెసి, దుర్గామాత ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి బోనాలు సమర్పించారు. సర్వ శిక్షా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని డప్పు చప్పులతో అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి యాద గిరి,జిల్లా కార్య దర్శి తిరుపతి, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, కవిత, కృష్ణ, సంజీ వ,జెద.సరిత, వివిధ మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*రామన్నపేట, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)*

ధర్మ రెడ్డి ,పిల్లాయిపల్లి కాల్వల ఆధునీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం2,10.2 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు గాను గురువారం సుభాష్ సెంటర్లో రైతులు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న కాల్వల పనులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధిక నిధులు మంజూరు చేసి వాటి మహర్దశకు కృషి చేస్తుండడం పట్ల ఆయన రైతుల పక్షాన హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, ఎండి అక్రమ్ ఎండి జమీరుద్దీన్ రామిని రమేష్ జిల్లా వెంకటేశం కొమ్ము శేఖర్ బషీర్ లు పాల్గొన్నారు



## కోదండ రెడ్డిని కలిసిన బుర్రి బాలచందర్

*బీబీనగర్ డిసెంబర్ 19, (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని మండలంలోని పడమటి సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సేవాలాల్ సీనియర్ నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ గురువారం ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసి ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమీల్, విశ్వేశ్వర్, నరహరి, రమణారెడ్డి, రహీం పాల్గొన్నారు.



## గోహత్య నిషేధించి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలి

### డిసిపి కి వినతి పత్రం సమర్పించిన బజరంగ్దళ్

*భువనగిరి రూరల్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త):*

భువనగిరి పట్టణంలో బైపాస్ రోడ్డులో గోవధకు వెళ్తున్న మూడు వాహనాలను బజరంగ్దళ్ కార్యకర్తలు ఆపి పోలీసులకు అప్పగించడంతో వాటిని జియాగూడ లో గల గోశాలకు తరలించారు. గోవులను కబేలాకు తరలిస్తున్న వాహనాలు తరచుగా జిల్లా నుండి వెళ్తున్నాయని,వాటిని చెక్ పోస్ట్ ల ద్వారా నియంత్రించాలని,యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని నిఘ వ్యవస్థను పటిష్టం చేయాలని గురువారం డిసిపి రాజేష్ కి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీ ప్రచార ప్రముఖ బింగి భరత్ కుమార్, పట్టణ బజరంగ్దళ్ కన్వీనర్ నెమిలి నవీన్, కో కన్వీనర్ అక్షయ్ పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి.

*మోత్కూర్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త):*

ఇంటర్మీడియట్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి సి రమణి అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మోత్కూరును ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యాబోధన విషయమై విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు అనంతరం వృత్తివిద్య విద్యార్థుల అంది జాబ్ ట్రైనింగ్(ఓజ్) నిర్వహిస్తున్న కేంద్రాలు సందర్శించిన అనంతరం ప్రిన్సిపాల్ జి ప్రభజిస్టిస్ అధ్యక్షతన అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో నూరు శాతం ఫలితాలకు సూచనలు సలహాలు అందజేశారు. అలాగే ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులలో ధైర్యం విశ్వాసం పెంపొందించేందుకు వారిలో ఉండే భయాలను అపోహలను తొలగించేందుకు హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ లైఫ్ పొటెన్షియల్స్(ు) కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో బ్రదర్ రవీందర్ బ్రదర్ మునిందర్లు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు అలాగే రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రామన్నపేట మొబైల్ టీం వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు సలహాలు అందజేశారు అవసరమైన విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు.



## అమితాషా అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి:

*ఆత్మకూరు ఎం డిసెంబర్ 19 (ప్రభాతవార్త):*

కేంద్ర హోం మంత్రి అమితాషా నిన్న రాజ్యసభల్లో ప్రసంగిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాల పై పెద్ద రాజకీయ దుమారం చెలరేగిందని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెళ్ల సురేష్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ను అవమానించేలా అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, ఇందుకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ముంబాయి బోటు ప్రమాదంలో బీబీనగర్ యువకుడు మృతి

*బీబీనగర్ డిసెంబర్ 19, (ప్రభాతవార్త):*

ముంబాయి లోని గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర అరేబియా సముద్రంలో బుధవారం జరిగిన పడవ ప్రమాదంలో బీబీనగర్ పట్టణానికి చెందిన ప్రవీణ్ శర్మ( 34 )మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా దీవులకు పర్యాటకులతో వెళుతున్న ఫెర్రీని స్పీడ్ బోట్ వేగంగా ఢీకొట్టడంతో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయినట్లు ఈ ప్రమాదంలో సుమారు 13 మంది మృతి చెందినట్లు అందులో బీబీనగర్ నివాసి ఎన్ఏడి బోటు మెకానిక్ గా పనిచేస్తున్న ప్రవీణ్ శర్మ కూడా ఉన్నారు. ప్రవీణ్ శర్మ సికింద్రాబాద్ లోని ప్యారడైజ్ వద్ద గల సంస్థలో ఎన్ఏడి కార్మికులుగా 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సమాచారం కుటుంబ సభ్యులకు అందగానే హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. ప్రవీణ్ స్నేహితులతో పాటు కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు.

## ఎమ్మెల్యే వీరేశం ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*రామన్నపేట, డిసెంబర్ 19 (ప్రభాతవార్త)*

ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాల్వలకు న కరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 2,10. రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించడం తో



రైతుల దశాబ్దపు కాల చిరకాల కోరిక ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో పూర్తికానుందని పిసిసి మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే వీరేశం క్వార్టర్స్ లో ఆయన కలుసుకొని శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ కాలువల ఆధునీకరణకు కృషిచేసిన ఘనత ఎమ్మెల్యే వీరేశం కు దక్కిందని గుర్తు చేశారు ఆయన వెంట మాజీ ఎంపిటిసి ఎండీ రెహాన్ ఉన్నారు

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం :

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 19 (ప్రభాతవార్త):*

గ్రామ స్థాయి నుంచి బిజెపి బలోపేతంగా ఉందని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బూతు స్థాయి నుంచి పార్టీ నిర్మాణం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన బిజెపి బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రాగటి.మచ్చగిరి, లోడి.వెంకటయ్య ,యాస వెంకట్ రెడ్డి ,పైల ప్రశాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, పరకాల రాంబాబు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఆగని అక్రమ పి.డి.ఎస్ బియ్యం దందా

*వలిగొండ డిసెంబర్ 19 (ప్రభాతవార్త) :*

వలిగొండ మండలంలో అధికారుల దాడులు నిర్వహించి సిజ్ చేసి కేసులు నమోదు చేసిన ఆగని అక్రమ పి.డి.ఎఫ్ బియ్యం దందా. బుధవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో సివిల్ సప్లై అధికారుల బృందం దాడులు నిర్వహించి కొంతెంల వెంకటేశం అక్రమ ధన సంపాదన కోసం తక్కువ ధరకు కొనుగోలు చేసి నిల్వ ఉంచిన 31 కింటాల్లా పి.డి.ఎస్ బియ్యాన్ని సీజ్ చేసి, వ్యాపారిపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు అప్పచెప్పినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ బి. బాలమణి గురువారం తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి....

**పీఏ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**

**24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి**

**రికార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 19ప్రభాతవార్త:*

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు, గురువారం నాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న అవుట్ పేషెంట్ల, వివిధ రకాల జబ్బులతో వస్తున్న వారి వివరాలు, ప్రసవాలు, ఇతర పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వైద్య ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్లు, మందులు అన్నిటిని పరిశీలించారు, గర్భిణీ స్త్రీలకు నిర్వహించే పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నెలనెలా రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. అదేవిధంగా చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు,వివిధ రకాల వ్యాధులతో వచ్చే ప్రజలకు సరైన వైద్య చికిత్స లు అందించాలని చెప్పారు. పీఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేరని తెలుసుకుని తక్షణమే డిప్యూటషన్ పై స్టాఫ్ నర్స్ ను ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోనే స్టాఫ్ నర్స్ నివాసం ఉండేలా నివాస గృహాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తాహశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపిడివో ఎల్. చంద్రమౌళి,ఎపివో శ్రీనివాస్, ఆర్ఐ, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి...

**ఈనెల చివరినాటికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 19ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు, గురువారం నాడు మండలంలోని అంగడిపేట గ్రామపంచాయతీలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తో కలిసి ఆమె పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని ఆమె తెలిపారు, ఉమ్మడి పిఏపల్లి మండలంలో 14324 మంది లబ్ధిదారులను సర్వే చేయవలసి ఉన్నట్లు ఆమె తెలిపారు, రోజుకు ఎన్ని కుటుంబాలు వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని ఆమె సూచించారు, ఈనెల ఆఖరిలోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు,కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఎంపీడీవో ఎల్ చంద్రమోళి, తాహశీల్దార్లు శ్రీనివాస్ రావు, ఆర్ ఐ క్రాంతి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు,



# మిర్యాలగూడలో గంజాయి విక్రేత అరెస్ట్..l.300 కిలోల గంజాయి స్వాధీనం

**-వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి రాజశేఖర్‌రాజు**

*మిర్యాలగూడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త*

గంజాయికి అలవాటుపడిన విద్యార్థి ఈజీమనీ వేటలో..గంజాయి విక్రయితగా మారి పోలీసులకు చిక్కిన ఘటన గురువారం మిర్యాలగూడ పట్టణంలో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్‌రాజు నిందితుడి వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన సిరికొండ భానుప్రకాష్ కోదాడకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమాలో త్రిబుల్‌ఈ చేస్తున్నాడు. కోదాడకు చెందిన అకిల్ అలియాస్ సోను, డేంజర్ రాఘవులు అనే వ్యక్తులతో స్నేహం చేస్తూ గంజాయికి అలవాటు పడ్డాడు. వారితో పాటు తరచూ ఒరిస్సా అంధ్రప్రదేశ్ బోర్డర్‌లోని కూర్మనూర్ గ్రామంలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసే వివిధ ప్రాంతాలలో కళాశాల విద్యార్థులకు ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకోవడంతో ఇది చూసి ఈజీగా డబ్బులు సంపాదించవచ్చని దురుద్దేశంతో మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లో ఉంటూగంజాయి విక్రేతగా మారాడు. నవంబర్ నెలలో తిరిగి కూర్మనూర్ గ్రామంలో ఒక వ్యక్తి దగ్గర రెండున్నర కిలోల గంజాయిని కొనుగోలు చేసితీసుకొచ్చి. అందులో కొంత హైద్రాబాద్‌లోని దూల్పేట్, మిర్యాలగూడలోని పలు ప్రాంతాల్లో కొందరికి విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. మిగిలిన కిలో 300 గ్రాముల గంజాయిని తిరిగి విక్రయించేందుకు వెళ్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఎస్ఐ సుధీర్‌కుమార్‌తన సిబ్బందితో కాపుగాసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద సుమారు 35వేల విలువైన గంజాయిని, 2వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని, తిరిగి కోర్టు అనుమతితో మిగిలిన నిందితుల అచూకీ కోసం విచారణ చేపడుతామన్నారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన ఒన్‌టౌన్ సిఐ కరుణాకర్, ఎస్ఐ సుధీర్‌కుమార్, కానిస్టేబుళ్లు చందా వెంకటేశ్వర్లు, హుస్సేన్, శ్రీను, రైటర్ ఎస్‌కె తమీజుద్దీన్, బి.వీరబాబు, నర్సింహులను ప్రత్యేకంగా అభినందించారు.





# ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల అభివృద్ధికి వరాల జల్లు

**- రూ.11.90 కోట్లు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**- కళాశాలల అభివృద్ధితో పేద విద్యార్థుల చదువులకు మేలు**

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి రూ.11.90 కోట్లు మంజూరు చేసి భారీ నీటిపారుదల, పౌరసరఫరా ల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోమారు తన అభివృద్ధి మార్కు చూపించి హుజూర్‌నగర్‌కు నిధుల వరాల జల్లు కురిపిస్తూ నిధుల విడుదల జివో ను రెండు జివోల అనుమతి తెచ్చారు. ఈ జివోల ప్రకారం ప్రభుత్వం విడుదల చేసిన రూ.11.90 కోట్ల నిధులతో జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు, వసతుల కొరకు రూ.7.25 కోట్లు జి.వో.235 ద్వారా మంజూరు చేయగా అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న భవనంపై జి ప్లస్ వన్ భవన నిర్మాణంతోపాటు తరగతి గదుల కొరకు, ఇతర వసతుల కొరకు రూ.4.65 కోట్లను జి.వో.నెం.234 ద్వారా నిధులు విడుదల చేయ డం జరిగింది. ఈ నిధులతో రెండు కళాశాలల్లో విద్యార్థుల చదువులకు అవసరమైన అన్ని వసతులు సమకూరుతాయని ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, అ ధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేయి స్తూ అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోమారు హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల, మేధావుల ప్రశంసలు అందుకుంటున్నారు.





విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## మాదకద్రవ్యాలతో జీవితాలు సర్వనాశనం

*గరిడేపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

: సమాజంలో మాదకద్రవ్యాలు ఎంతో ప్రమాదకరమని వాటిని ఉపయోగించడం వల్ల జీవితాలు సర్వనాశనం అయిపోతాయని మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగాలు, నష్టాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాటికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే ఇబ్బందులపై విద్యార్థులకు వివరించారు.



అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఆవరణలో మాదకద్రవ్యాలు వాడటం వలన జరిగే నష్టాలను తెలిపే పోస్టర్లను గోడలకు అతికించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి, గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి

*నాగారం డిసెంబర్ 19 ప్రభాతవార్త*

హోం శాఖ మంత్రి అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్ అన్నారు.



గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ని అగౌరవపరిచి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. నేడు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే మంత్రి పదవిలో కొనసాగుతున్న విషయాన్ని మరిచి మాట్లాడడం ఆయన అహంకారానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఆయన వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చిప్పలపల్లి బాలస్వామి చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు ఒడ్డయినా ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటాం

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

ప్రాణాలు ఒడ్డయినా ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుబాటి బాబురావు అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన మాల నాయకులను ముందస్తు అరెస్టు చేసి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులను మాల మహానాడు నాయకులుగా ఖండిస్తున్నాం అన్నారు. సూర్యాపేట జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా 16 వాహనాల్లో హైదరాబాద్ కు బయలుదేరిన నియోజవర్గ మాల మహానాడు నాయకులను, అరెస్టు చేసినంత మాత్రాన మాలల ఉద్యమం ఆగదు అన్నారు. వర్గీకరణ అనేది సాధ్యం కాదని అన్నారు. మాలల కు అన్యాయం చేసే పార్టీలకు పుట్టగతులు లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఇట్టి మల్ల శీను, ఇట్టి మల్ల బెంజిమెన్, జిల్లా కో కన్వీనర్



గొట్టిముక్కల రాములు, కొల్లపూడి దయాకర్, దాసరి పున్నయ్య, కొల్లపూడి కళ్యాణ్, సప్పిడి సైదులు, సప్పిడి సావిత్రి, దాసరి రాములు, దాసరి నరేందర్,కామల్ల రాజా, పాశం కోటమ్మ, పాలడుగు రాజు, పాశం రాము, బొలెద్దు అరుణ్, ఉదరి రంజిత్, గొబ్బె రాము,మాదుగుల దశరథ్, బండి భాస్కర్, బొల్లెద్దు అంబేద్కర్,లింగాల అనిల్, బొప్పన్ రమేష్,రామాల అశోక్, పాశం నరసింహారావు తదిత రులు పాల్గొనడం జరిగింది

## గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

*మోతె.. డిసెంబర్ 19 ప్రభాతవార్త.*

.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు



అనుబంధం) సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించి, నిర్ణయం తీసుకోకుంటే ఈనెల 26 27న టోకెన్ సమ్మె చేస్తామని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో ఆంజనేయులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు, పరుశురాములు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## శతాధిక వృద్ధురాలు మృతికి పలువురు నివాళులు

*మోతె.. డిసెంబర్19 ప్రభాతవార్త..*

మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు అప్పల వెంకమ్మ (106) మృతి చెందడంతో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలతో కలిసి వెంకమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పిం



చారు అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

*మోతె.. డిసెంబర్ 19 ,ప్రభాతవార్త*

..విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. శ్రీవాణి , సాయి గీత , వకే గోపాల్ రావు , అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, శోభ బాయ్ , అంగన్వాడి కార్యకర్తలు పద్మ, పార్వతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్,సైబర్ నేరాలపై కళాబృందాలు తో అవగాహన

*మద్దిరాల /డిసెంబర్ 19:ప్రభాత వార్త*

:ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మద్దిరాల ఎస్సై వీరన్న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తువ పదార్థాలపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందం తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా శ్రీ. వీరన్న మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, వీగిశి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను దీశి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నుఅతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య,చందు పోలీస్ సిబ్బంది కళాబృందం సిబ్బంది గోవయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగార్జున పాల్గొన్నారు.



## కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా జంపాల గోపి ఎన్నిక

*.మోతె.. డిసెంబర్19 ప్రభాత వార్త..*

మోతె మండల కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన జంపాల గోపి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా నుండి 2025 జనవరి 12న జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి క్రీడాకారుడుగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జంపాల గోపి మాట్లాడుతూ చిన్నప్పటినుండి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల శిక్షణ మూలంగా క్రీడల్లో రాణించానని, ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే క్రీడలలో రాణించేందుకు కృషి చేస్తానన్నారు.

## ప్రశాంతంగా ప్రజా వేదిక

*గరిడేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త*

: మండల కేంద్రమైన గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురు వారం ఉపాధి హామీపై ప్రజా వేదికను నిర్వహించారు. 2023 24 ఆర్థిక సంవత్సరానికి సం బంధించిన పనులపై ఈనెల 8 నుంచి 18వ తేదీ




వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. సామాజిక తనిఖీ అనంతరం నిర్వహించిన ప్రజా వేదికలో ఉపాధి హామీ పనుల వివరాలను కూలీలకు సంబంధించిన వేతనాలను పనులకు ఉపయోగించిన మెటీరియలకు సంబంధించిన వివరాలను తనిఖీ బృందం వివరించారు. మండలంలో 202324 ఆర్థిక సంవత్సరానికి గా 1282 పనులు చేయడం జరిగిందని ఈ పనులకు సంబంధించి కూలీలకు 7,04,96,371 రూపాయలు చెల్లించడం జరిగిందని ఇదే పనులకు ఉపయోగించిన మెటీరియల్ కోసం 32,96,234 రూపాయలను ఖర్చు చేసినట్లు తనిఖీ బృందం తేల్చింది. మొత్తం మండలంలో 7,37,92,605 రూపాయల విలువ గల ఉపాధి హామీ పనులపై తనిఖీ బృందం పూర్తిస్థాయి లో వివరాలు సేకరించి సంబంధిత నివేదికను ప్రజా వేదికలో పాల్గొన్న అధికారుల ముందు ఉంచారు. మండలంలోని కల్మలచెరువు, మంగాపురం తండా గ్రామాల్లో కొన్ని ఆరోపణలు మినహాయించి మిగిలిన అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై ఖర్చు చేసిన రూపాయలపై ప్రజావేదిక ప్రశాంతంగా జరిగింది. కల్మలచెరువు మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన పొరపాట్లను గుర్తించిన అధికారులు వాటిపై విచారణ జరిపి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజా వేదిక రాత్రి పొద్దుపోయే వరకు జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శిరీష, మండల ప్రత్యేక అధికారి శ్యాం ప్రసాద్, ఎంపీడీవో సరోజ, మండల పంచాయతీ అధికారి హరి సింగ్, ఏ వి ఓ లింగారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ రాణి, ఏపీవో సురేష్, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో నిషా ముక్త ప్రోగ్రాం.

*తిరుమలగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త.*

తిరుమలగిరి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో నిషా ముక్త భారత్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. నిషా ముక్త భారత్ కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు . నిశాముక్త భారత్ కు పిల్లలు చెడు అలవాట్లకు అలవాటు పడి తప్పుదారిలో నడవకుండా ఉండాలని మార్పు మనతోనే మొదలవ్వాలని పిల్లలందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ, స్కూల్ టీచర్ సోమయ్య, అంగన్వాడీ టీచర్స్ శోభ, ఫరీదా, ప్రపుల్లారాణి, జ్యోతి, అరుణ. తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి

*మోతె.. డిసెంబర్ 19 ప్రభాతవార్త..*

కంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కి ఉన్న అవగాహనను వ్యక్తం చేశారని .దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలన్నారు. ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలపడం హర్షణీయమన్నారు.